

## ప్రకృతి ఆరాధనలో భాగంగా నాగదేవతకు పూజలు

**నేడు నాగులచవితి**

ఖమ్మంకల్చరల్, అక్టోబర్ 24
ప్రభాతవార్త

దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ జరుపుకుంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధరమైనది. కనుక దానిని

2వ పేజీలో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# ప్రభాత వార్త

శనివారం 25, అక్టోబర్ 2025 — 16 పేజీలు





# ప్రశ్నల వర్షం

- పేట సొసైటీ అక్రమాలపై ముమ్మర విచారణ
- అనేక లొసుగులపై సుదీర్ఘ నిలదీత
- క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్న బత్తిన
- మాకేమీ తెలియదని అంగీకరించిన ఇతర సభ్యులు

**ఇంటిలిజెన్సీ ఆరా**

అశ్వారావుపేట/ప్రభాతవార్త

అశ్వారావుపేట సహకార పరపతి సంఘు అక్రమాలపై శుక్రవారం ఇక్కడ సుదీర్ఘ విచారణ జరిగింది. అధికారి రాజశేఖరరెడ్డి నేతృత్వంలో సమన్లు పంపగా ఆరుగురు సంఘ డైరెక్టర్లు హాజరయ్యారని తెలిసింది. మరొకరు తన వ్యక్తిగత పనిమీద గ్రామాంతరం వెళుతున్నందున హాజరుకాలేకపోతున్నట్లు లేఖ అందించినట్లు సమాచారం. దాదాపు రూ.అరకోటి లావాదేవీలకు సంబంధించిన అంశంమీద ప్రశ్నలు సంధించగా, డైరెక్టర్ల నుంచి ఏవిధమైన "ఔట్‌పుట్"

2వ పేజీలో...




# బినామీ.. దుకాణాల రాజ్యం!



**ఖమ్మం కార్పొరేషన్ ఆదాయానికి గండి**

**టెండర్లు లేక లీజుదారులే రాజులు**

ప్రభాతవార్త, ఖమ్మం కార్పొరేషన్
అక్టోబర్ 24:

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అద్దె దుకాణాలు ఇప్పుడు కొందరి బినామీల చేతుల్లోకి వెళ్లి కాసుల యంత్రాలుగా మారాయి. లీజులు ముగిసినా కొత్త టెండర్లు నిర్వహించకపోవడంతో కార్పొరేషన్ ఆదాయానికి గండి పడుతోంది. తక్కువ అద్దెలకు దుకాణాలు

2వ పేజీలో...




ఖమ్మం,
ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ పనితీరు మూడు పువ్వులు ఆరు కాయలు మాదిరిగా వర్ధిల్లుతుంది అనుకుంటున్నారా? ఇంటర్ ఫలితాలలో ఇతర జిల్లాల కంటే ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో కొనసాగుతుంది అనుకుంటున్నారా? అయితే మీరు పప్పులో కాలేసినట్లే..

# కొలువు సర్కార్‌లో.. ధ్యాసంతా ప్రయివేట్‌లో!

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పడిపోతున్న ఫలితాలు
- సన్నగిల్లుతున్న సర్కార్ వారి చదువులు

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు సర్కార్ గిరి కొలువులో పనిచేస్తున్నప్పటికీ వారి ధ్యాస అంతా ప్రైవేటు జూనియర్ కళాశాలల చుట్టూ తిరుగుతూ ఉంటుంది. జూన్, జూలై చదువుల కాలం ఆరంభం అయింది అంటే చాలు నాలుగు రాళ్లు పోగేసుకునేందుకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో నిబంధనలు ఎలా ఉన్నా, అన్ని కూడా వారికి సక్రమంగానే కనిపిస్తూ ఉంటాయి. అనుమతులు లేకపోయినా పర్వాలేదు. పెద్ద పెద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు వాల్ రైటింగ్ ఇలా ఏ రూపంలో ప్రచారం చేసుకున్న కనీసం ఆ వైపు కన్నెత్తి కూడా చూడరు. పర్మిషన్ ఉంటే చేతిలో నాలుగు పైసలు ఎలాగో రావు అందుకే అనుమతులు

2వ పేజీలో...



# కొలువు సర్కార్‌లో...!!
# ధ్యాసంతా ప్రైవేట్‌లో..!!

(మొదటి పేజీ తరువాయి..)

లేకుండా ఇష్టానుసారంగా ఇంటర్మీడియట్ విద్యను ప్రవేటుగా నమ్ముకుంటూ నాలుగు రాళ్లు వెనకేసుకుంటున్న అధికారులు ఇప్పుడు ఖమ్మంలో గత 20 సంవత్సరాలుగా తిష్టి వేసి కూర్చున్నారు. సాధారణంగా రెండు లేదా ఐదు సంవత్సరాల వ్యవధిలో బదిలీలు జరుగుతాయి. కానీ 20 సంవత్సరాలు దాటుతున్న కూడా ఓ అధికారి ఖమ్మం కుర్చీ వదలడం లేదంటే ఇక్కడ పరిస్థితులు ఏ స్థాయిలో ఉపయోగపడుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కాలేజీకి వెళ్లాల్సి ఉంటుంది. కానీ హాజరు మాత్రం ఉండదు ఆ విద్యార్థులు ఆ కళాశాలలో చదవకుండా ప్రైవేట్ గా అకాడమీ లలో చేరి నీటి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. లక్షలకు లక్షలు ఫీజులు రూపంలో అకాడమీల నిర్వాహకులు విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడుతూ ఉంటే అటువంటి వారికి అధికారులు వెన్ను దన్నుగా నిలబడుతున్నారనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. అకాడమీల కు పర్మిషన్ ఇచ్చే అంశం తమ పరిధిలో లేదని అధికారులు చెబుతున్నప్పటికీ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కాలేజీకి వెళ్లకుండా అకాడమీ లలోతిష్టి వేసి అక్కడే విద్యాభ్యాసం చేస్తుంటే కనీసం ఆ వైపు కూడా కన్నెత్తి చూడటం లేదు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు విద్యాశాఖ పరిధిలోకి వస్తున్నప్పటికీ వారి భవితవ్యాన్ని అధికారులు పట్టించుకోకపోవడం విశేషం.

ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల అనుమతులు లేకుండా కాలేజీలు స్థాపించకుండా అకాడమీల పేరుతో ఇంటర్ విద్యార్థులను జాయినింగ్ చేయించుకోవటం అధికారుల నిరక్ష ్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది.

వరుసగా ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ ఫలితాలు కాలక్రమమైన దిగజారి పోతున్నాయి. గతంలో జిల్లా ఖ్యాతి రాష్ట్రవ్యాప్తంగా వినిపించేది. కానీ చెయ్యి చాచే అధికారులు దశాబ్దాల తరబడి ఖమ్మంలోనేతిష్టి వేసి ఎటువంటి బదిలీలు లేకుండా పైరవీలు సాగిస్తూ పైసల కోసం సర్కార్ చదువులు ప్రవేటు వారి ముంగిట చాకిలపడటం అంతకన్నా దైన్యస్థితి మరొకటి ఉండదేమో..సర్కార్ కొలువులో పనిచేస్తున్న ఓ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి తన శాఖ పరిధిలో ఫలితాలు ఘనంగా పెరగాలని ఆశిస్తారు. కానీ నా నాటికి ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థ మరింత అధ్వాన పరిస్థితికి దిగజారి పోవడం దీని ప్రభావం జిల్లా ఖ్యాతి మీద పడడం ఆందోళన కలిగించే అంశంగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల విద్యా బోధన ,వసతి సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలలో అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజాప్రతినిధులతో సంప్రదించి తగిన నివేదికలను సర్కార్కు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ వచ్చిన సొమ్ము వచ్చినట్లుగానే ఎటు పోతుందో తెలియని అయోమయం. సమస్యలు మాత్రం యధావిధిగా దర్శనమిస్తున్నాయి. ఫలితాలు పాతాళానికి పడిపోతున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా హాజరు పడాల్సి ఉంటుంది. సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు తరగతుల పనితీరు అధ్యాపకుల బోధనలు వారి పనితీరు అవసరంలో పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయటం లేదు, విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా తగ్గిపోతుంది. బోధన లో నాణ్యత లోపిస్తుంది. వీటిని పర్యవేక్షణ చేయాల్సి న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు వాటిని గాలికి వదిలి ప్రైవేటు అకాడమీలు, ప్రైవేట్ కళాశాలల అంశాలలో ఎక్కువ దృష్టి కేంద్రీకరించి నాలుగు పైసలు పోగేసుకునేందుకు ఎక్కువ ధ్యాస చేస్తున్నట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు వస్తున్నాయి. సర్కార్ కొలువులో ఉంటూ ప్రైవేట్ గా ఆలోచనలు చేయటం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఖమ్మం జిల్లా అత్యంత దారుణమైన వెనుకబడిన జాబితాలోకి వెళ్లిపోయింది. ఒకప్పుడు ఇంటర్ ఫలితాలలో టాప్ త్రీ లో ఖమ్మం జిల్లా ఉండేది ప్రస్తుతం టాప్ 20 లో కూడా వెతుక్కోవలసిన పరిస్థితులకు దిగజారిపోవడం కోసం మెరుపు.

### సర్కార్ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు..

తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి జూనియర్ కళాశాలలను నడుపుతుంది. జిల్లావ్యాప్తంగా 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 56 సెక్టర్ కళాశాలలు, 77 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు కొనసాగుతున్నాయి. ప్రైవేటు విద్యా వ్యవస్థ రాకెట్ వేగంతో దూసుకుపోతుంటే, ప్రభుత్వం జూనియర్ కళాశాలల ఫలితాలు మాత్రం వెతికిన కనిపించడం లేదు. పట్టుమని పదిమందికి ర్యాంకులు వచ్చిన సందర్భాలు లేవు. తెలంగాణ ప్రభుత్వంలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారి ప్రతిష్ట ను మరింత పెంచే విధంగా ఫలితాలు ఉండాలే గాని అందుకు విరుద్ధంగా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారుల పనితీరు ఉండటం విమర్శలకు తావిస్తున్నాయి. రెండు దశాబ్దాలుగా ఖమ్మంలో తిష్ట వేసిన ఇంటర్ విద్యాశాఖ అధికారులపై బదిలీ వేటు పడినప్పుడే ఈ వ్యవస్థ కాస్త గాడిలో పడే అవకాశాలు లేకపోలేదని ప్రజలు భావిస్తున్నారు. అధికారుల పనితీరు సర్కార్ కు కొలమానంగా ఉండాలే కాని ప్రైవేట్ వ్యవస్థలకు ధారాధత్వం అయ్యేవిధంగా వ్యవహరించటం సర్కార్ చదువులకు విద్యార్థులు దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. సర్కార్ చదువుల వైపు విద్యార్థులను మళ్లించాలే గాని, ప్రవేట్ వ్యవస్థలకు ఉపయోగపడే విధంగా వ్యవహరిస్తే ఆ కొలువులకు అర్థమే ఉండదు.

జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారుల పనితీరుపై ఒక అన్నేసి ఉంచి ఈ వ్యవస్థను గాడిలో పెట్టాల్సి న అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# ప్రశ్నల వర్షం

(మొదటి పేజీ తరువాయి..)

రాలేదట. అంటే ఇందులో తమకేమీ తెలియదని అన్నారని చెబుతున్నారు. అంటే అక్రమం జరిగిందనో లేదా అవాస్తవమనో వీళ్ళు ధృవీకరించినట్లు కాదు. నిజానికి ఇంతకు మునుపు అనుకున్నట్లు సహకార సంఘంలో జరిగే ప్రతీదానికీ వైయక్తిక బాధ్యత (కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ) ఉంటుంది. అందువల్ల డైరెక్టర్లం దరినీ ప్రశ్నించడమనేది ప్రొసీజర్. అందువల్లే విచారణాంశాలను వారిముందు పెట్టి వాస్త వాలను రాబట్టే ప్రయత్నం చేస్తారనేది అంతరికీ తెలిసినవిషయమే. తమకేం తెలియదన్నారంటే వీరివైపునుంచి అక్రమాన్ని వ్యతిరేకించినట్లు కాదనే అనుకోవాలి. ఇదిలా ఉంటే 3 వ సిగ్మెంట్ డైరెక్టర్ బత్తిన పార్థసారధి మాత్రం ప్రభాత వార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. లోపల తాను విచారణాధికారికి సమర్పించిన విన్నపాలను బయటికి చెప్పారు. జనరల్‌బాడీ, మైంటెనెన్స్, సమావేశాలు గానీ.,ఏటా నిర్వహించాల్సి న మహాజనసభ గానీ అసలు ఇక్కడ ఏనాడూ నిర్వహించలేదని, అసలు సొసైటీలో ఎవరు ఏం చేస్తున్నారో, నిధులకు ఏవిధంగా రెక్కలు తొడుక్కుంటున్నాయో డైరెక్టర్లకు తెలిసే అవకాశమే లేదని నివేదించినట్లు వెల్లడించారు. అంతే కాకుండా 16.02.2022 తేదీన నాటి అధ్యక్షులు నూతక్కి నాగేశ్వరరావు మరణించగా, ఆరోజు నుంచీ ఈరోజు దాకా అశ్వారావుపేట పిఎసిసి విధుల నిర్వహణలో వహించిన నిర్లక్ష్యం క్షమించరానిదిగా చెప్పానన్నారు. సీఈఓ, ప్రసిడెంట్, స్టాఫ్‌అసిస్టెంట్ వీళ్ళముగ్గురే ప్రతీ లావాదేవీకీ నేరుగా బాధ్యత వహించాలి తప్పా., డైరెక్టర్లకు అసలు లోపల ఏం జరుగుతున్నదో కూడా తెలియనీయకుండా జాగ్రత్త పడ్డారని విచారణాధికారికి వివరించి నట్లు బత్తిన వెల్లడించారు. ఆ ఎరువుల అమ్మకాలేమిటో., వచ్చిన డబ్బు ఏమవుతు న్నదో., ఊహాజనిత ఖర్చులే రూ.4లక్షలు దాటిపోతుంటే ప్రతీ ఏటా విధిగా వచ్చిపోయే ఆడిటర్లు ఏం చేశారో.,రూ.20 లక్షలకు పైగా జరిగిన ధాన్య సేకరణకు సంబంధించి "ట్రక్ షీట్స్" కొట్టకపోవడం, వాటిపై ఆయా రైస్‌మిల్లుల అప్రూవల్స్ లేకపోవడం వంటి అంశాలను చాలా తీవ్రంగా పరిగణించాలని తాను కోరినట్లు సారధి స్పష్టం చేస్తూ అక్రమాలకు ఎవరు బాధ్యులైతే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ఈమధ్యలో ఇంటిలిజెన్స్ అధికారులు కూడా అక్కడికి వచ్చి వివరాలు సేకరించినట్లు సమాచారం. పేట మాజీ ఉపసర్పంచ్ రేమళ్ళ కేదార్‌నాథ్ హాజరై 2010 ఫిక్సెడ్ డిపాజిట్ల వివరాలు కోరి రికార్డులతో సరిపోల్చుకున్నట్లు తెలిసింది.

### చిరుద్యోగి చిలక్కొట్టుడు ?

ఈ అక్రమాల రొంపి ఇలా కొనసాగు తుం డగా., ఓ చిరుద్యోగి చిలక్కొట్టుడు ఆధారాలు బయటపడ్డాయి. నిరక్షరాస్య నిరుపేద రైతులకు రుణాలు జారీ చేసి సమయంలో వారినుంచి లంచాలు వసూళ్ళు చేస్తున్నట్లుగా అనిపించే ఓ సిసి పుటేజి ఒకటి వెలుగులోకి వచ్చింది. ఐతే రైతులేదో ఆ ఉద్యోగి చేతికి అందించడం, తక్ష ణం దాన్ని అతను జేబులో పెట్టుకోవడం మాత్ర మే మనకు అందులో కనిపిస్తుంది తప్పా., ఖచ్చితంగా అది "నగదు"గా నిశ్చయానికి రాలేంత. కాకపోతే ఆ సందర్భంలో అక్కడ రికార్డయిన సన్నివేశం మాత్రం డబ్బు వసూళ్ళే అనిపించేలా ఉన్నది. సరేఏదో చేసి పెట్టి నందుకుపదోపరకో ఖర్చులకు ఇవ్వడం ఎక్కడైనా పరిపాటే.

### విచారణ ముగిసినట్లేనా

ఈరోజుతో మొత్తం విచారణ ముగిసిందా లేక ఇంకా తీగలు లాగే ఏర్పాట్లేమైనా మిగిలి ఉన్నాయా అనేది తెలియలేదు. కాకపోతే., విచారణా నివేదికను జిల్లా సహకార అధికారికి నివేదిస్తారు. దరిమిలా వారు దాన్ని తమపైని అధికారులకు పంపడం, ఇదంతా సహజంగా జరిగే ప్రక్రియ. డిఆర్ఓ కి అందించే తుది నివే దిక బయటపడి చేతికందితే దాన్లోని అంశాల ఆధారంగా మరింత లోతుగా విశ్లేషించు కోవచ్చు.., ధాన్య సేకరణలోని "ట్రక్‌షీట్ల" వ్యవహారపు సమస్త వివరాలతో.

# నాచారంలో దారుణం

## భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

**ఏన్కూరు,అక్టోబర్ 24, ప్రభాతవార్త**



భార్యపై అనుమానంతో గొడ్డలితో నరికి చంపిన ఘటన మండల పరిధిలోని కాలనీ నాచారం గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున సం ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి: కాలనీ నాచారం గ్రామానికి చెందిన తాటి రామారావుకు,తాటి గోవర్షినికీ గత కొ న్ని సంవత్సరాలు క్రితం ప్రేమ వివాహం చేస్తున్నారు.వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నా రు.గోవర్షిని అదే గ్రామానికి చెందిన అఖిల్ అలియాస్ ఆదామ్ అనే యువకుడితో వివా హేతర సంబంధం పెట్టుకుంది.సుమారు ఎనిమిది నెలల క్రితం భర్త..పిల్లలను వదిలి పెట్టి ఆమె అఖిల్‌తో సహజీవనం చేస్తూ వెళ్లిపోయింది.ఈ నేపథ్యంలో తాటి రామారావు భార్యను పలుమార్లు ఇంటికి పిలుచుకొని వచ్చినా ఆమె మళ్లీ అఖిల్ వద్దకే వెళ్లిపోయేది.సుమారు మూడు రోజుల క్రితం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పా ల్వంచలో చదువుతున్న తమ కూతురును చూడడానికి గోవర్షిని అక్కడకు వచ్చిం ది.ఈ విషయం తెలుసుకున్న రామారావు అక్కడికి వెళ్లి తన భార్యతో మాట్లాడి వెం ట పెట్టుకొని ఇంటికి (కాలనీ నాచారం)నకు తీసుకొని వచ్చాడు.భర్త తాటి రామారా వు ఎన్నిసార్లు సర్ది చెప్పినప్పటికీ భార్యలో ఎటువంటి మార్పు రాకపోవడంతో విసు కు చెంది శుక్రవారం తెల్లవారు జామున ఇంటిలో భార్య గోవర్షిని(32) నిద్రిస్తుండగా రామా రావు గొడ్డలితో ఆమె తలపై నరికాడు.దీంతో గోవర్షిని అక్కడికక్కడే మృతి చెందింది.ఈ సంఘటన స్థలానికి వియం బంజర్ సిఐ ముత్తిలింగం,ఏన్కూరు ఎస్ ఐ సంధ్య చేరుకొని గ్రామస్తుల ద్వారా వివరాలను సేకరించడం జరిగింది.బంధువుల ఇ చ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రకృతి ఆరాధనలో భాగంగా నాగదేవతకు పూజలు

దైవస్వరూపంగా భావించి మన పూర్వీకులు చెట్టును. పుట్టను, రాయిని, రప్పను, కొండ ను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలాసమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూ వస్తున్నారు. ఇదే మన భారతీయ సంస్కృతిలోని విశిష్టత. నిశితంగా పరిశీలిస్తే అందులో భాగంగానే నాగుపాము ను కూడా నాగరాజుగా. నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనం చేసే క్రిమికిటకాదులను తింటూ, పరోక్షంగా రైతుకు పంట నష్టం కలగకుండా చేస్తాయట. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి. మన పురాణాలలో నాగులచవితి గురించి ఎన్నో గాథలు ఉన్నాయి. దేశమంతట పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగులచవితి నాడు నాగేంద్రుని శివభావముతో అర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతుల వుతారని భారతీయుల నమ్మకం. ఈ నాగుపాము పుట్టలో పాలు పోయుటలో గల అంతర్యమని చెప్తారు పెద్దలు. నాగుల చవితి రోజు ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజను చేసి చలిమిడి, చిమ్మిలి (నువ్వులతో చేస్తారు). అరటిపళ్ళు. తాటి బుర్ర గుంజు, తేగలు మున్నగునవి నివేదన చేస్తారు. ఆ సందర్భంగా పుట్ట వద్ద దీపావళి నాడు మిగిలిన మతాబులు, కాకరపువ్వోత్తులు, టపాసులు మొద లైనవి చిన్నపిల్లలు ఎంతో సంతోషంగా కూడా కాలు స్తారు. మన భార తీయుల చాలా ఇళ్ళలో ఇలవేల్పు సుబ్రహ్మణే శ్వరుడే ఆరాధ్య దైవంగా పూజిస్తారు.

# బినామీ దుకాణాల రాజ్యం!

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకున్న లీజుదారులు వాటిని బినామీలకు మూడు రెట్లు ఎక్కువకు అద్దెకిచ్చి కోట్ల లాభాలు దోచుకుంటున్నారని సమాచారం.

### లీజు ముగిసినా... టెండర్లు లేవు

ఏడు సంవత్సరాల క్రితం లీజులు ముగిసినా, కొత్త టెండర్లను నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నించగా వ్యాపారులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఫలితంగా లీజులు పెంచి యథాతథంగా కొనసాగిస్తున్నారు.

### 74 దుకాణాలు – కోట్ల రూపాయల ఆట

కార్పొరేషన్ పరిధిలోని 74 దుకాణాలు ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లో ఉన్నాయి. పెవిలియన్ గ్రౌండ్, స్టేషన్ రోడ్, సిటీ బస్టాండ్ ప్రాంతాల్లో నెలకు కేవలం రూ.8-10 వేలకే అద్దెలు వసూలు చేస్తున్నారు.

### బినామీలకు అద్దె – లీజుదారుల కాసుల పంట

లీజుదారులు దుకాణాలను బినామీలకు మూడు రెట్లు అధిక ధరకు ఇచ్చి భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. అధికారులు ఈ వ్యవహారంపై మౌనం వహించడం చర్చనీయాంశంగా మారింది.




**అధికారులు మౌనమే – ప్రజల్లో ఆగ్రహం**

కార్పొరేషన్ దుకాణాల లీజు, బకాయిల వివరాలు ఇవ్వడానికే అధికారులు వెనుకాడుతున్నారు. ప్రజా ఆస్తులు కొందరి చేతుల్లో "ప్రైవేట్ లాభాల కేంద్రాలుగా" మారిపోవడంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## పలు వివాహా వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

### వివాహా వేడుకకు ఆహ్వానం అందజేత..!

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 24 (ప్రభాత వార్త)*

పాలేరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శుక్రవారం పర్యటించి పలు వివాహా వేడుకలకు హాజరయ్యారు. తిరుమలాయపాలెం మండలంలోని బీరోలు గ్రామానికి



చెందిన బండారు వెంకటనారాయణ రెడ్డి, రాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె దీపిక రాజశేఖర్ రెడ్డి ల వివాహం కూసుమంచి మండలంలోని పాలేరు బివి రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా, ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కొప్పుల శ్రీనివాసరెడ్డిసునీత కుమార్తె త్రివిధ రెడ్డి మధుకర్ రెడ్డి వివాహా మహోత్సవానికి హాజరై నూతన దంపతులను



ఆశీర్వదించారు. ఖమ్మం రూరల్ మండలంలోని కాచిరాజుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ చావిడి రామారావునాగమణి దంపతుల కుమార్తె కీర్తి, అఖిల్ ల వివాహం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్ లో జరుగగా వారి వివాహ వేడుకకు హాజరై అక్షి ంతలు వేసి నూతన వధూ వరులను దీవించారు.

**వివాహా వేడుకకు ఆహ్వానం అందజేత..**

బచ్చోడు గ్రామానికి చెందిన దీకొండ కృష్ణకాంత్ వివాహం లక్ష్మి మోనిక తో ఈ నెల 26 న కేశవాపురం స్టేజి సమీపంలోని అనుషా గార్డెన్ లో జరుగనుంది. ఈ కల్యాణ వేడుకకు రావాలని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా వివాహ వేడుకకు హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, బెల్లం వేణు, మాజీ సర్పంచ్ లు దేవరం దేవేందర్ రెడ్డి, బండ్ల సురేష్, వంచర్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏనుగుల మాలతి, శ్రీదర్, ముదిరెడ్డి లచ్చిరెడ్డి, జక్కుల యాదగిరి, ఆసిఫ్ పాషా, అంగిరేకుల రమణారావు, షేక్ చందు, బోడ జగదీష్, దాసరి వెంకన్న, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తాగుతున్న ఐదుగురు యువకులు అరెస్ట్:

*టేకులపల్లి అక్టోబర్ 24, ప్రభాతవార్త:*

టేకులపల్లి మండల కేంద్రంలో గంజాయి తాగుతున్న ఐదు గురు యువకులు శుక్రవారం పట్టుబడ్డారు. ఇల్లందు డిఎస్పి చంద్రబాను తెలిపిన వివరాల ప్రకారం... టేకులపల్లి మండల కేంద్రంలోని సమ్మక్క సారక్క గద్దల వద్ద అనుమానస్పదంగా ఉన్న ఐదుగురు యువకుల్ని పెట్రోలియం చేస్తున్న టేకులపల్లి పోలీసులు పట్టుకొని విచారించగా గంజాయి పట్టుకొనితాగుతున్నట్లు తెలిసింది. ఐదుగురి యువకుల వద్ద 0.531 గ్రాముల రూ. 26.550/ విలువ గల గంజాయి లభ్యమయింది. నాలుగు సెల్ ఫోన్లు, తి౩20 3152 నెంబర్ గల బైక్, 1500 స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. గంజాయి సేవిస్తున్న యువకులు బానోత్ కుమార్, తేజవత్ అనిల్, జాటోత్ శివ, గూగులోత్ సాయి, గూగులోత్ వినాయక్, యువకులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు యువకులు బానిస కావొద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. డిఎస్పి తో పాటు టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై అలకుంట రాజేందర్ ఉన్నారు.




## ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్ హర్షణీయం:

### పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్

### జిల్లా విద్యాధికారిణి డా.శ్రీజ కి అభినందనలు

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 24 (ప్రభాత వార్త)*

విద్యార్థుల భవిష్యత్ ను గాలికి వదిలేసి, బయట చక్కర్లు కొడుతూ అడ్డంగా బుక్కైన తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భూక్య కేశ్యాను జిల్లా విద్యాధికారిణి(డిఈఓ) డా.శ్రీజ విధుల నుండి సస్పెండ్ చేయడం హర్షణీయమని పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ప్రధానోపాధ్యాయుడుగా అనుభవం కలిగిన కేశ్యా పలుమార్లు పాఠశాల విధులకు హాజరైనట్లుగా ఎఫ్ఆర్ఎస్ యాప్ లో హాజరు వేసుకుని, అనుమతి లేకుండా బయట తిరుగుతూ రాజకీయ పార్టీల సమావేశంలో పాల్గొనడం సరైంది కాదన్నారు. అదే విధంగా కూసుమంచి



మండలంలోని నరసింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారి విద్యార్థినీలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వికృత చేష్టలతో లైంగిక వేదింపులకి పాల్పడిన ఉపాధ్యాయుడు జి.వీరయ్య ను సస్పెండ్ చేసి, ఫోక్సో కేసు నమోదు చేయడం సంతోష దాయకం అని తెలిపారు. ఉపాధ్యాయుల పై వచ్చిన ఆరోపణల పై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి సస్పెన్షన్ వేటు పడేలా కృషి చేసిన జిల్లా విద్యాధికారిణి డా.శ్రీజ కి మస్తాన్ అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థుల లక్ష్యాలను సాధనకై ప్రత్యేక తరగతులు

*కారేపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త,*

విద్యార్థులు తమ భవిష్యత్తులో ఎంచుకున్న లక్ష్యాలని ప్రేరేపించడం కోసమే ఈ మోటివేషన్ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆర్బిఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి కుమార్ అన్నారు మండల కేంద్రమైన. ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మోటివేషన్ శిక్షణ తరగతు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు అవకాశాలను అన్వేషించుకోవాలని: 10వ తరగతి, ఇంటర్ లేదా డిగ్రీ తర్వాత ఏయే కోర్సులు, ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు దీనికోసం వివిధ వనరులను ఉపయోగించుకోవచ్చు అన్నారు. మీరు ఆసక్తి ఉన్న రంగాల గురించి పూర్తిగా తెలుసుకొని తెలుసుకొని. ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్తులో వాటికి ఉన్న డిమాండ్ వంటి విషయాలను పరిశోధించాలన్నారు. నిపుణులను సంప్రదిస్తూ మీరు ఆసక్తి ఉన్న రంగాలలో పనిచేస్తున్న నిపుణులతో మాట్లాడటం ద్వారా వారి అనుభవాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఎన్ విజయకుమారి ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి.సుధారాణి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి తమ్మిశెట్టి శ్రీనివాస్ గ అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## పోలీసుల అదుపులో జూదరులు

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ : 8050/ నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశామని దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## నేరం రుజువు కావడంతో జైలు శిక్ష విధించిన జడ్జి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :*

దమ్మపేట మండలం పెద్ద గొల్ల గూడెం గ్రామానికి చెందిన మారుతి సీతారాములు, రావుల రఘురాం, మారుతి వెంకటేష్ లు క్రైమ్ నెంబర్ 49/2018, 294 (బి), 354, 506, ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ కేసు నందు ముద్దాయిలుగా ఉన్నారు. వీరి పై నేరం రుజువు కావడంతో జే ఎఫ్ సి ఎం కోర్టు జడ్జ్ బొమ్మాతి భవాని రెండు సంవత్సరాల ఏడు నెలల సాధారణ జైలు శిక్ష, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఈ కేసును దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్ష పడేలా చేసిన ఎస్సై జలకం ప్రవీణ్, కోర్టు కానిస్టేబుల్ రాంబాబును అధికారులు అభినందించారు.

## మహిళ ఆత్మహత్యయత్నం

*మధిర అక్టోబర్ 24 ప్రభాతవార్త*

మధిర పట్టణ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన మహిళ కుటుంబ కలహాలతో శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేసింది. కాలనీకి చెందిన కోట అర్చన(32) అనే మహిళ ఆర్థిక సమస్యల కారణంగా తలెత్తిన వివాదం



తో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. దీనిని గుర్తించిన కుటుంబ సభ్యులు మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తన తండ్రి ద్వారా సంక్రమించిన ఆస్తిని తనకు చెందకుండా తల్లి సోదరుడు ఆస్తిని తమ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అన్న కారణంతో ఈ మహిళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం సివిల్ కేసు కావడంతో కొద్దిరోజుల క్రితం దీనిని పోలీసులు తిరస్కరించడం జరిగినట్లు సమాచారం. దీంతో మనస్థాపాని గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిసింది.

## కర్నూలు బస్ ప్రమాదంలో వల్లభి గ్రామ యువకుడు మేఘనాథ్ మృతి,

### గ్రామంలో విషాదఛాయలు

*ముదిగొండ ప్రభాత వార్త :*

కర్నూలు సమీపంలో చోటుచేసుకున్న బస్ ప్రమాదంలో ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన యువకుడు చిట్టూరి మేఘనాథ్ (25) దుర్మరణం చెందాడు. బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేస్తున్న మేఘనాథ్, దీపావళి పండుగ సెలవుల సందర్భంగా స్వగ్రామానికి వచ్చి, తిరుగు ప్రయాణంలో ఈ దుర్ఘటన జరిగింది. మేఘనాథ్ తండ్రి శ్రీనివాస్ వల్లభి గ్రామంలోని ఐఓబీ బ్యాంక్ (ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్) లో గోల్డ్ లోన్ విభాగంలో పనిచేస్తున్నారు. కొడుకుతో కలుసుకుని ఆనందంగా గడిపిన కుటుంబం, క్షణాల్లోనే దుఃఖసముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనతో వల్లభి గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. స్నేహితులు, బంధువులు, గ్రామస్థులు మేఘనాథ్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మేఘనాథ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.


# సీజ్ చేసిన ఇసుక వేలం

**- రూ.7 లక్షల 44వేలకు కైవసం**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** సీజ్ చేసిన ఇసుకను బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తాసిల్దార్ ప్రసాద్ అధ్యక్షతన వేలం నిర్వహించారు. ఈ వేలం పాటకు 18 మంది వెయ్యి రూపాయల చొప్పున డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున మూడు లక్షలగా ప్రారంభమైన పాట చివరికి ఏడు లక్షల 44 వేల రూపాయలకు సారపాక కు చెందిన షరీఫ్ అనే వ్యక్తి పాడుకున్నారు. ఇటీవల కోయగూడెం పంచాయతీ పరిధిలో బ్యాచింగ్ ప్లాంట్ లో రెవిన్యూ అధికారులు ఇటీవల సీజ్ చేసిన 34 టిప్పర్ల( 500 క్యూబిక్ మీటర్ల) 600



అధికారులు ఇటీవల సీజ్ చేసిన 34 టిప్పర్ల( 500 క్యూబిక్ మీటర్ల) 600 చొప్పున ఇసుకను తరలించనున్నారు.




# సిపిఐ శతవసంతాల ముగింపు ఉత్సవాలుపై విస్తృత ప్రచారం చేయాలి

**సారపాక ప్రభాతవార్త:**

సిపిఐ శతవసంతాల ముగింపు ఉత్సవాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్య వెంకటేశ్వర్లుఅన్నారు.సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సారపాక కాపర్తి భవన్ లో సిద్దవు సుబ్బారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ శత వసంతాల ముగింపు వార్షికోత్సా వాల సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే బహిరంగ సభకు సంబంధించి జనసమీకరణ, నిధి వసూళ్ల లక్ష్యాలును, అదేవిధంగా సభ్యత్వ నమోదు, చేర్పింపు లక్ష్యాలను పరిపూర్తి చేయడంతోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయి జీప్ జాతా కార్యక్రమాలను జయప్రదం చేయాలని, ముగింపు ఉత్సా వాల సందర్భంగా అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో ఉత్సా వాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అలవాల సీతారాంరెడ్డి, పేరాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సబ్బం నాగేశ్వరావు, మండల సీనియర్ నాయకులు లోకి రెడ్డి శంకర్ రెడ్డి ,కూరపాటి దాస్, నాగరాజ్ ,ముదిగొండ బాలకృష్ణ, దాసరి మల్హార్, హైమావతి ,గద్దల రాంబాబు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.




# ఎంఈఓ తోటమల్ల రమకు అభినందనలు తెలిపిన టీఎస్ యుటిఎఫ్

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ తరపున డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంచాలకులు నికోలస్, సంయుక్త సంచాలకులు వెంకట నరసమ్మ ల చేతుల మీదుగా ఉత్తమ విద్యాధికారి గా సన్మానం ,ప్రశంసా పత్రాన్ని పొందిన భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమను టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి మరియు జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల, భద్రాచలం ప్రధానోపాధ్యాయురాలు రమ సేవలను గుర్తించిన రాష్ట్ర విద్యాశాఖ, పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అనేక ప్రత్యేక కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తూ, వారికి కావలసిన కనీసం మౌలిక సదుపాయాలను పట్టణ ప్రముఖుల సహాయంతో సమకూరుస్తూ పాఠశాల విద్యాభివృద్ధికి మరియు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తూ జిల్లాలోనే భద్రాచలం మండలాన్ని విద్యాభివృద్ధిలో ముందు ఉంచడానికి మండల విద్యాశాఖ అధికారిగా కృషిచేస్తూ మంచి పరిపాలనాదక్షురాలు గా అందరి ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్న రమ కృషి కి సరైన గుర్తింపు లభించిందని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్, కోశాధికారి ఎస్ ఆశాలత, మండల కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్, కే సైదులు, సంఘ సభ్యులు సువర్చల, మమత, ఎం.రజిని తదితరులు పాల్గొన్నారు.

# చదువుకొని ప్రయోజకులు కావాలి

**- న్యాయవాది పరిటాల సంతోష్**

**చర్ల, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**

విద్యార్థులు చదువుకొని ప్రయోజకులు కావాలని ఇందుకు గాను ఇప్పటి నుండే ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలని న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ బొబ్బిలిపాటి రవికిరణ్ జన్మదినం సందర్భంగా మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి, పరిటాల సంతోష్ కుమార్ నేతృత్వంలోని మిత్రబృందం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం నిలయ విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు రెండు వాటర్ గీజర్లను అందచేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడాను. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. తాము ఏమి కావాలో చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తనకు ఎంతగానో ఆకట్టుకుందని అందుకే గతంలో పాదరక్షలు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి మాట్లాడుతూ తమ స్నేహితుడు కిరణ్ అందించిన స్ఫూర్తితో జన్మదినాల సందర్భంగా డబ్బు వృధా చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. వనవాసీ విద్యార్థులు రానున్న శీతాకాలంలో చలికి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో గీజర్లను అందచేసినట్లు వెల్లడించారు. కొమరం భీం విద్యార్థి నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టిసారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని అన్నారు. విద్యతోనే వినయం విధేయత వస్తుందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆకుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకే తాను విద్యపై దృష్టిసారించి పేద విద్యార్థులకు సహకారమందించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. వనవాసీ సంస్థ ఏ ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం పొందదని, కేవలం దాతల ద్వారానే నడుస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్థకు దాతలు తమవంతు సహకారమందించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, బొబ్బిలి పాటి రవికిరణ్, ముసలి సతీష్, అంబోజీ సతీష్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి



# టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం నర్సాపురం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐటిసి హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఆధ్వర్యంలో టాయిలెట్స్ నిర్మాణంకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుభాష్, సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ, ఐ టి సి హ్యాండ్ ఇన్ హ్యాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పనికి తగ్గ వేతనం ఇచ్చేంతవరకు పోరాటాలను ఉధృతం చేయాలి

**- సీఐటీయు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్**

**- తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ నూతన కమిటీ ఎన్నిక..**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజన కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం రూ.3000 జీతం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని మెరుగైన వేతనం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన పథ కం కార్మికుల యూనియన్ జిల్లా మహాసభ దుమ్ముగూడెం లో జరిగిన సందర్భంగా ప్రారంభ ఉపన్యా సంఘం గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ మీరు చేసే పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని అన్నారు. ఈ డిమాండ్స్ ఆధారంగా రానున్న కాలంలో పోరాటాలు కొనసాగుతాయని అన్నారు నూతన కమిటీ ఎన్నిక మహాసభలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నూతన కమిటీని ఎన్నిక చేశారు అధ్యక్షురాలిగా జిలకర పద్మ (జిల్లా కేంద్రం) కార్యదర్శిగా శీబీ సుల్తానా (ఇల్లందు) కోశాధికారిగా వెంకట నరసమ్మ (ములకలపెల్లి)ఉపాధ్యక్షు లుగా రామ లక్ష్మీ (అశ్వాపురం) శివకుమారి (భద్రాచలం) రాణి (టేకులపల్లి) కుమారి (దుమ్ముగూడెం)సహాయ కార్యదర్శి లుగా సమ్మక్క (చర్ల) రమ్య ఈశ్వరమ్మ దమ్మపేట శైలజ మణుగ రు జ్యోతి పాల్వంచ కమిటీ సభ్యులు గా నిరోషా చర్ల సమ్మక్క దు మ్ము గోడమా దేవి భద్రాచలం రమాదేవి అశ్వాపురం అరుణామనుగూర్ చంద్రకళ పినపాక రమాదేవి కరకగూడెం కుమారి ఇల్లందు నాగలక్ష్మి టేకులపల్లి. నజ్మా గుండాల సుభద్ర పాల్వంచ అంజమ్మ ములకలపల్లి బుచ్చమ్మ అన్నపురెడ్డిపల్లి నాగ ధర్మ అశ్వారావుపేట ఆ సభ విజయవంతనికి ప్రతి ఒక్కరికి జాన బో ధన పథకం కార్మికుల యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకమిటి నుండి కృతజ్ఞతలు తెలియజేశారు8 మంది ఆఫీస్ బైరస్ కమిటీ సభ్యులు అన్ని మండలాలకు ప్రతి నిధ్యం వహిస్తూ 27మందితో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగినదికార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొమరం చంటి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మరణం చంద్రయ్య సిఐటియు జిల్లా నాయకులు కొరస చిలకమ్మ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.





# నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్: లంక శివ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:** యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని టిఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల యువజన విభాగం అధ్యక్షుడు లంకా శివ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువతకు ఇస్తానన్న హామీలు ఎక్కడ వదిలేశారని, నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి,వచ్చేదాకా మీరు ఇస్తానన్న రూ.4 వేల నిరుద్యోగ భృతి ఎటుపాయేనని,ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాల్లో ఎన్ని లక్షలు ఇచ్చారని,తొలి,మలి విడత ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన యువత కుటుంబాలకు హామీ ఇచ్చిన ఉద్యోగాలేవి అని,జూన్ 2 నుండి సెప్టెంబర్ 17 వరకూ గల జాబ్ క్యాలెండర్ మాట ఏమిటని, ఈ రెండు సంవత్సరాల కాలంలో నాలుగు లక్షల ఉద్యోగాల కసరత్తు ఎంతవరకు వచ్చిందని, యువతకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎప్పుడు కొనిస్తారని,యువతీ,యువకులకు కొరకు సోనియమ్మ బిడ్డగా మాటిచ్చిన ప్రియాంక గాంధీ హామీల పరిస్థితేంటని ప్రశ్నించారు.

# వికే కోల్ మైన్‌లో సమస్యలు పరిష్కరించండి

**- సింగరేణి కార్మికులతోనే వికె ఓసిలో బొగ్గు వెలికి తీయాలి**

**రుద్రంపూర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

వికే కోల్ మైన్ లో సమస్యలు పరిష్కరించాలని, సింగరేణి కార్మికులతోనే వికె ఓసిలో బొగ్గు వెలికితీయాలని కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు అన్నారు. శుక్రవారం ఉదయం వికె ఓసిలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో ఓసి మేనేజర్ మురళి ని కలిసి కోరారు. అనంతరం బ్రాంచ్ కార్యదర్శి మాట్లాడుతూ... వికె ఓసిలో బొగ్గు వెలికితీత సింగరేణి కార్మికులతోనే తీయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీకే ఓసి మూత పడిన తరువాత జెవిఆర్ ఓసి కి డిప్యుటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి పేరెంట్ మైన్ వికే ఓసి కి తీసుకురావాలని కోరారు. వికె ఓసి లో



పంపు ఆపరేటర్ యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు పర్మినెంట్ డిసిగ్నేషన్ ఇవ్వాలని, సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని గుర్తింపు సంఘం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో వికె ఓసి పిట్ కార్యదర్శి ఏం ఆర్ కె ప్రసాద్, మెంగన్ రవి, కోటి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ ఆఫీస్ లైసెన్ ఆఫీసర్‌గా డాక్టర్ మాలతి

**- ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం సన్మానం..**

**కొత్తగూడెం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా హెడ్ ఆఫీస్ లైసెన్ ఆఫీసర్గా డాక్టర్ మాలతి కొమ్ము నియమితులయ్యారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా లైసెన్ ఆఫీసర్ నియామక పత్రం అందచేయడం జరిగినది. తదానంతరం సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ మాలతి కి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు సిఎండి ఎన్ బలరాం నాయక్ , డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, జిఎం పర్సనల్ కవిత నాయుడు నేతృత్వంలో డాక్టర్ మాలతి తో సహా ఏడుగురి ఎస్సీ లైసెన్ ఆఫీసర్లను సింగరేణి వ్యాప్తంగా నియమించడం జరిగినది. సింగరేణిలో మొట్ట మొదటి సారిగా ఒక ఎస్సీ మహిళను కార్పొరేట్ ఏరియా లైసెన్ ఆఫీసర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉన్నది. అలాగే డాక్టర్ మాలతి తండ్రి కొమ్ము రంగస్వామి ఏజీఎం ఐఈడీ రిటైర్డ్, సింగరేణి చీఫ్ లైసెన్ ఆఫీసర్గా పనిచేసి పదవీ విరమణ పొందినారు. అయన సేవలను గుర్తించి డాక్టర్ మాలతిని కార్పొరేట్ ఏరియా లైసెన్ ఆఫీసర్గా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిఎం ఆర్ అండ్ డి మేకల కనకయ్య, కె రాజీవ్ కుమార్ మెయిన్ వర్క్




షాప్, డిప్యూటీ సి ఎం ఓ డాక్టర్ సునీల, డాక్టర్ వినూత్న, డాక్టర్ కృష్ణమూర్తి, కె హతి రామ్ కార్పొరేట్ ఏరియా ఎస్టేలైజర్ ఆఫీసర్, కలవల చంద్రశేఖర్ డిప్యూటీ జిఎం కొత్తగూడెం ఏరియా లైసెన్ ఆఫీసర్, జిమ్మిడి మల్లేష్ ట్రెజరర్ సెంట్రల్ కమిటీ, ఎం చంద్రమోళి డివైజియం ఎక్స్ప్లోరేషన్ కార్పొరేట్, పొనుగంటి అంకుష్ సెంట్రల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మొగిలిపాక రవి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కమిటీ సభ్యుడు, చెరిపెల్లి నాగరాజు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కమిటీ సభ్యుడు, ఉర్సు సుదర్శన్ ఆర్ సి హెచ్ పి పిట్ కమిటీ సెక్రటరీ, డాక్టర్ శ్యామల చిల్డ్రన్ స్పెషలిస్ట్, బీసీ నాయకులు సకినాల సమ్మయ్య, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బీసీ సంఘం బూర్గుల రామారావు, వైస్ ప్రెసిడెంట్ ఇల్లందు ఏరియా, బిసి నాయకులు వంగపండ్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడికి రూ. 50 వేలు విరాళం

**తల్లాడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో అయ్యప్ప మాలధారులకు తన వంతుగా రూ. 50 వేలు విరాళాన్ని నిర్వాహకులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి భక్త బృందం సభ్యులు దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసారపు అభిరామ్, స్వాములు విలాసాగరం వెంకట్రావు, విలాసాగరం శ్రీను పాల్గొన్నారు.



# ఎస్ఆర్ కాలేజీలో విద్యార్థిని మిస్సింగ్

**- అర్బన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు**

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో గల కోర్టు సమీపంలో ఉన్న ఎస్ ఆర్ కాలేజీలో యం పి సి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని కనపడకుండా పోయినట్లు సమాచారం. కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతూ అదే కాలేజీకి సంబంధించిన హాస్టల్లో ఉంటూన్న విద్యార్థిని గురువారం మధ్యాహ్నం నుండి కనపడకపోవడంతో కాలేజీ యాజమాన్యం ఖానాపురం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఖానాపురం అర్బన్ సీఐ భాను ప్రకాష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

**- భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావు**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించిన భారీ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించిన డా.తెల్లం వెంకటరావు, ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థినిలు మరియు రోటరీ క్లబ్ సభ్యుల ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి లక్ష ్యం కావాలనీ, ప్రపంచ రోటరీ సంస్థ ప్రపంచంలో పోలియోని నిర్మూలించడానికి ఎంతో కృషి చేస్తుందనీ, ప్రపంచం మొత్తానికి పోలియో వ్యాక్సిన్ ప్రపంచ రోటరీ సంస్థ సరఫరా చేస్తుందనీ, ప్రభుత్వాలు రోటరీ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్తూ ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ప్రతి ఇంటిలో సంవత్సరానికి రెండుసార్లు పోలియో చుక్కల మందులు వేసి భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా చేశారని, భవిష్యత్తులో పోలియో రాకుండా నివారించేందుకు ఈ అవగాహన ర్యాలీలను దేశవ్యాప్తంగా రోటరీ సంస్థ నిర్వహిస్తుందని కాబట్టి భద్రాచలంలో కూడా పోలియో చుక్కలు ప్రతి ఒక్కరికి అదే విధంగా చూడాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని, ప్రచారం చేయాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలపై ఉందని డా.తెల్లం వెంకటరావు ఉద్ఘాటించారుకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల సమూహాన్ని ఉద్దేశించి ప్రభుత్వ డిగ్రీ




కళాశాల ప్రిన్సిపల్ కే జాన్ మిల్టన్ ప్రసంగిస్తూ, సేవా కార్యక్రమాల్లో తామెప్పుడూ ముందుంటామని తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విద్యార్థులు చాలా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటారని భవిష్యత్తులో రోటరీతో కలిసి సమాజ సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటామని పేర్కొన్నారు. సుమారు 500 మంది పాల్గొన్న ఈ అవగాహన ర్యాలీ నందు రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ బాబు రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ధనకొండ రాఘవయ్య, గంజి సంపత్, కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసు బుడగం శ్రీనివాసరావు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ప్రముఖ క్రీడాకారుడు దాట్ల శ్రీనివాసరాజు లతోపాటు కిరణ్ కుమార్, అకాడమిక్ కోర్డినేటర్ శ్రీమతి హిమజ, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ శ్రీను, అధ్యాపకులు నాగసమీరా, రాఘసుమ రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ క్లబ్ సభ్యులు అనేకమంది స్వచ్ఛంద సంస్థల నాయకులు సంఘ సేవకులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# రూ.49కే గ్రూప్స్, రైల్వే ఉద్యోగాలకు కోచింగ్...

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

ఐ కేర్ స్టడీస్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో కేవలం రూ .49 కే గ్రూప్స్, రైల్వే ఉద్యోగాలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు సీఈఓ రాము రాథోడ్ తెలిపారు. ఆన్లైన్ లో యూపిఎస్సి ,గ్రూప్ 1,2,3,4, ఏఈఈ ,ఏఈ, ఎస్సై, పిసి కోచింగ్ క్లాసెస్, మోక్ టెస్ట్ ఇస్తుంది. గతంలో పెద్ద పెద్ద ఇన్స్టిట్యూట్ లో చెప్పిఅనుభవం ఉన్న అధ్యాపకులచే పూర్తి తరగతులు, మోక్ టెస్ట్ సిరీస్ ఇస్తుంది, దీనికి ఒక సంవత్సరం వాలిడిటీ ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఇది కేవలం పేద, గ్రామీణ ఉద్యోగ అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని తక్కువ ధరలో ఇస్తున్నట్టు సీఈఓ రాము రాథోడ్ చెప్పారు. పూర్తివివరాలు 9494984188,9553901860 సంప్రదించాలని కోరారు.

# పదవ తరగతి పరీక్ష ఫీజు ఫీజు చెల్లింపు తేదీ ఖరారు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు తేదీని డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్, హైదరాబాద్ ఖరారు చేసినట్లు కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి బి. నాగలక్ష్మీ ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈనెల 30వ తేదీ నుండి నవంబర్ 13 వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చును. 50 రూపాయల అపరాధ రుసుముతో నవంబర్ 29 వరకు, 200 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 2 నుండి 11వ తేదీ వరకు, 500 రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 15 నుండి 29వ తేదీ వరకు చెల్లించ వచ్చును. జిల్లాలోని పదవ తరగతి రాసే విద్యార్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలని తెలిపారు.

# డిఎల్ఆర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**

**రుద్రంపూర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో గత 20 సంవత్సరాలుగా సివిల్ డిపార్ట్మెంట్లో డిఎల్ఆర్ గా విధులు నిర్వహిస్తున్న డిఎల్ఆర్ కార్మికులు జి.ఎం ఆఫీస్, వి.కే 7 మైన్ మరియు ఏరియా వర్క్ షాప్ లలో క్లీనింగ్ వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం జిఎం ఆఫీస్, ఏరియా వర్క్ షాప్ 4 ఇంక్లైన్ నందు షిఫ్ట్ అవడంతో ఏరియా మారిందని, గత 20 సంవత్సరాలుగా చేయుచున్న డిఎల్ఆర్ కార్మికులను పక్కన పెట్టి ఏరియా మారిందని వేరే డి ఎల్ ఆర్ కార్మికులను అక్కడికి పంపడం జరుగుతుందని జిఎం ఆఫీస్ వర్క్ షాప్ లో పని చేసే డిఎల్ఆర్ కార్మికులు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కు శుక్రవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ స్పందిస్తూ సివిల్ ఏ.జి.ఎం రామకృష్ణ ను కలిసి వారితో మాట్లాడి వారిని యధా స్థానంలో పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని వారిని కోరడం జరిగింది, వారు స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరిస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సివిల్ ప్రైవేట్ సూపర్వైజర్ సంజయ్ డిఎల్ఆర్ మహిళా కార్మికులు త్రివేణి, కుమారి, లక్ష్మి ్మ, మహావి, సౌభాగ్య లక్ష్మి ్మ, వసంత, కుమారి, ఆర్ శ్రీనివాస్, డి రాజేష్, తదితరులు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.



## సిపిఐ శతవసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేద్దాం...


**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



పాల్వంచ టౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో ఖమ్మం లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. పాల్వంచ సి ఆర్ భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇట్టి వెంకట్రావు అధ్యక్షతన పాల్వంచ మండల కౌన్సిల్ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ... డిసెంబర్ 26న ఖమ్మం లో జరగనున్న పార్టీ వందేళ్ళ ఉత్సవాలకు సభ్యులు ప్రజలు వేల సంఖ్యలో ప్రతి మండలం పట్టణం గ్రామం నుంచి తరలి వెళ్లేందుకు జన సమీకరణ వాహనాల సమీకరణ పైన నాయకత్వం దృష్టిసారించాలని. 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు మన భారతదేశ నలుమూలల నుండే కాకుండా. 40 దేశాల నుండి కూడా ప్రతినిధులు హాజరవుతున్నారని. ఆయన తెలిపారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల చరిత్ర లో నిలిచి ఉత్తేజంగా నిలుస్తుందని అన్నారు. ఈ బహిరంగ సభకు పాల్వంచ.మండలం నుంచి వేలాదిగా ఖమ్మం తరలించాలని. భారత కమ్యూనిస్టు పార్టీకి భారతదేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందని అధికారం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం హక్కులు సంక్షేమం సాధనైజేయంగా పనిచేసిన ఏకైక పార్టీ ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు నిమ్మల రాంబాబు, వీసంశెట్టి పద్మజ. సిపిఐ మండల నాయకులు మన్నెం వెంకన్న. వైస్ గిరి వేములపల్లి శ్రీనివాసు. జర్పుల మోహన్ బాదావత్ శ్రీను. నీ ట్టా అమృతరావ్ వజ్జా వాసుఇ రుకులపాటి సుధాకర్ కోటి తిరుపతయ్య జక్కుల లింగేశ్వర్ జక్కుల సురేష్ లింగంపల్లి నాగేశ్వరరావు బానోత్ విజయ్. బానోత్ రంజిత్ సాయిలి శ్రీను సాయిలు వెంకన్న. సపవత్ వెంకటరమణ . వినోద్, మాలాత్ హరి వగ్గేలా పద్మ. ఎండూరి ప్రభావతి బత్తుల గోపాలకృష్ణ బాణాత్ రవి మేక రాంబాబు గుర్రం నాగయ్య.కంటే వీరేష్ తాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నీరుడు నరసింహారావు మృతికి నివాళులర్పించిన కొత్వాల...



పాల్వంచ రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

పాల్వంచ మండలం మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నీరుడు నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం పాల్వంచ మండలం పరిధి పుల్లాయిగూడెం లోని ఆయన భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన కుమారుడు నీరుడు రామకృష్ణ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నీరుడు రఘు,శెట్టిపల్లి తిరుపతయ్య, భూక్య బాసు,భగ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల వేణుగోపాల స్వామి ఆలయంలో సీఐ శ్రీలక్ష్మి ప్రత్యేక పూజలు



జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 24:

మండల పరిధి కాకర్ల గ్రామ సమీపంలోని ఎత్తయిన పాలగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో నిత్య పూజలు జరుగుతుంటాయి. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దైవాన్ని సందర్శించుకుని పూజలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్షి ్మ శుక్రవారం వేణుగోపాల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. దైవ సన్నిధిలో కొద్దిసేపు గడిపారు. ఆలయం అభివృద్ధి గురించి గ్రామ పెద్దలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎత్తయిన గుట్టపై సుందరంగా నిర్మించిన ఆలయం, చుట్టూ ఆకుపచ్చని ఆహ్లాదకర వాతావరణం భక్తులను మరింత ఉత్సాహపరిచే విధంగా ఉందని సీఐ అన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**- న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి చంద్రశేఖర రావు**

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:

ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ సామాజిక న్యాయం అందరికీ అందాలంటే ప్రభుత్వ సంస్థలు సక్రమంగా పని చేయాలనీ, బలహీన వర్గాలకు న్యాయం అందాలంటే ప్రతి ఒక్క విద్యార్థి చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు అంతేగాక నిర్భయ చట్టం 2012, ర్యాగింగ్, బాల్య వివాహాల నిషేధిత చట్టం వివరిస్తూ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని, విద్య పట్ల శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఆర్.రామారావు అధ్యాపకులు పిఎల్వి మాధవిలత పాల్గొన్నారు

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్‌పై వర్క్‌షాప్




ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 24, ప్రభాతవార్త:

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో కంప్యూటర్ సైన్స్ సి ఎస్ ఎం ఎ ఐ డి విభాగం ఆధ్వర్యంలో "రియల్‌టైమ్ ప్రాజెక్టులతో కృత్రిమ మేధస్సు ,యంత్ర అభ్యాస ఫండమెంటల్స్" పై ఐదు రోజుల ఆచరణాత్మక వర్క్‌షాప్ ను శుక్రవారం ప్రారంభించారు.ఈ వర్క్‌షాప్‌ను కళాశాల అధ్యక్షులు కాటేపల్లి నవీన్ బాబు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత యుగం పూర్తిగా సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత యుగమన, ప్రతి రంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషిన్ లెర్నింగ్ విస్తృత ప్రాధాన్యత పొందుతున్నాయని పరిశ్రమలు, విద్యా రంగం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లోని టెక్నాలజీలు విప్లవాత్మక మార్పులను తీసుకువస్తున్నాయని ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తాయని, అలాగే ప్రయోగాత్మక జ్ఞానం పెంపొందిస్తాయని, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పొందిన అనుభవాన్ని భవిష్యత్తులో తమ ప్రాజెక్ట్‌లలో, కెరీర్‌లో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్ టెక్నాలజీలు ప్రపంచాన్ని మార్చుతున్న రెండు ప్రధాన శక్తులని, ఈ రంగాల్లో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత అవకాశాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సయ్యద్ రిజ్వాన్,అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ రిసోర్స్ పర్సన్స్ ఉమాశంకర్ పారెళ్ళ, సయ్యద్ బాజీ, సయ్యద్ రిజ్వాన్, యశ్వంత్ గొడ్డేటి , కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఇంజన్ నరసింహారావు, సి ఎస్ ఎం ఏ డి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్ , విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం

**- బెటాలియన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు**

లక్షీ ్మదేవిపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



మండలంలోని 6వ బెటాలియన్ చాతకొండలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు , అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బెటాలియన్ లో విధులు నిర్వర్తిస్తున్న 35 మంది పోలీసు సిబ్బంది తలసేమియా పిల్లలకోసం తమ రక్తాన్ని ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పోలీసు అమర వీరుల సంస్మరణ రోజు లో భాగంగా 6వ బెటాలియన్ పోలీసు సిబ్బంది తలసేమియా తో బాధపడుతున్న పిల్లలకోసం రక్తాన్ని ఇచ్చి ప్రాణ దాతలు అవుతున్నారు అని తెలియచేశారు.ఈ కార్యక్రమానికి బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ పాండ్య, అసిస్టెంట్ కమాండెంట్‌లు డి.శ్రీనివాసరావు, హెచ్.అబ్దుల్ రషీద్ , కే.శంకర్, ఆర్.ఐ లు జె.లెనిన్ బాబు, శ్రీనివాసరెడ్డి, జి వి.రామారావు, జానయ్య ,కుటుంబరావు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో 5 లక్షల మందితో సిపిఐ శత జయంతి సభ..

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 24:** సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం వల్లమల సామేలు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు ముగుస్తున్న సందర్భంగా శత జయంతి ముగింపు వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, వివిధ రాష్ట్రాల నుంచి 40 దేశాల ప్రజా ప్రతినిధులు మహాసభకు హాజరవుతున్నారని అన్నారు. ఈ బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరయ్యే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కులమతాల మధ్య విభేదాలు సృష్టించి దేశ సంపదను కార్పొరేట్ వ్యవస్థకు మోడీ అప్పగించారని, కేంద్ర ప్రభుత్వ విధానాల వలన పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురవుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి నాగుల్ మీరా, తూము కోటయ్య, గుండెపిన్ని మధు, వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సీతయ్య, గార్లపాటి వీరభద్రం, అనుమల అశోక్, చిమట ముత్తయ్య, ఉదారి నాగయ్య, కంచర్ల రాఘవేంద్రరావు, పాలెపు ప్రభాకర్, కొండా వీరయ్య, చలమల నరసింహారావు, గుండెపిన్ని పుల్లారావు, చెరుకుమల్ల రాజేశ్వరరావు, బరగడ రమేష్, మహేష్, పూల్ సాహెబ్ పాల్గొన్నారు.



# లక్ష్మీపురం, పెద్దబీరవల్లి గ్రామాల రైతులకు కిసాన్ కపాస్ యాప్‌పై అవగాహన సదస్సు

**- పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు**

**బోనకల్, ప్రభాతవార్త :**

లక్ష్మి ్మపురం. పెద్దబీరవలి రైతులందరు ఈ సీసన్ నుంచి పత్తిని సీసిఐ కేంద్రాలలో అమ్మాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ అనే మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలి.ఈ యాప్ లో రైతు యొక్క మొబైల్ నంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోని, జిన్నింగ్ మిల్లులకు నిర్దేశించిన తేదీకి పత్తిని తీసుకువెళ్లి విక్రయించుకోవాలి అని మధిర వ్యవసాయసంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర తెలిపారు. కావున పత్తి పంట వేసుకున్న రైతులందరు మీ మీ సంబంధిత ఏఈవోలు దగ్గరికి వెళ్లి పంట నమోదు వెబ్సైటులో మీ యొక్క మైబైల్ నంబర్ సరిగ్గా వుందో లేదో చూసుకొని లేని యెడల మీ మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి.మొబైల్ నంబర్ సరిగ్గా లేకపోతే పత్తి సీసీఐ లో అమ్ముకోవడం కుదరదు కాబట్టి పత్తి రైతులందరు ఇది గమనించి మీ మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ



అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నంబర్ సరిచేసుకోవాలి అని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు గోగుల హరికృష్ణ, పండగ అనూష మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో "సుఖ ప్రసవాలు" పెంచాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి డా.రామారావు**

**మధిర అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్యను పెంచడంతోపాటు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం, జిల్లా అసంక్రమిక వ్యాదుల నివారణ ప్రోగ్రాం అధికారి డా. రామారావు కోరారు.శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, తెలంగాణ వైద్య విధానపరిషత్ సంయుక్తంగా స్థానిక మధిర రిక్రియేషన్ క్లబ్ లో వైద్య అధికారులు, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది తో ప్రత్యేక ప్రభుత్వ హాస్పిటల్ లో సుఖ ప్రసవాలు విషయం మీద సమన్వయ సమావేశం నిర్వహించారు. మధిర సివిల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. కనక పుడి అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో కానుపుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వైద్యులు డెలివరీలు పెంచాలని, దీనికి క్రింది స్థాయి పారామెడికల్ సిబ్బంది సూపర్ వైజర్ క్యాడర్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు హెచ్ఈఓ లు నర్సింగ్ ఆఫీసర్లు అందరూ ప్రతి గర్భిణీ స్త్రీ కీ సంపూర్ణ ముగా ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. అదే విధంగా మధిర ప్రభుత్వహాస్పిటల్ లో త్వరలో దియేటర్ ల్లో అన్ని




సౌకర్యాలు ఏర్పాటు చేసి సిజెరియేన్ ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతుందని మధిర హాస్పిటల్ సివిల్ సర్జన్, గైన కాలజిస్టు ప్రసన్న జ్యోతి తెలిపారు. అదే విధంగా స్కానింగ్ సౌకర్యం ఏర్పాటు మరియు గర్భిణీ స్త్రీ లు 5వ నెల నుండి 7వ నెల ప్రత్యేక చెకప్ లు తప్పకుండా అన్ని పీహెచ్ సీ లు నుండి మధిర ప్రభుత్వ హాస్పిటల్ కు పంపాలని సూచించారు. షుగర్ బిపి టెస్ట్ ల గురించి సంపూర్ణ వ్యాది నిరోధక టీకాలు కార్యక్రమం మొదలగు ప్రోగ్రాం లు టార్గెట్ పూర్తి చెయ్యాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, పీహెచ్ సీ డాక్టర్ లు వీరబాబు, పృథ్వి రాజ్, ప్రశాంత్ రామ్మోహన్ నాయక్, మోదుగు వెంటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, షహనాజ్ తదితరడాక్టర్ బృందం వివధా పారామెడికల్ సిబ్బంది ఆశ నోడల్ పర్సన్ లు పల్లె దావఖాన్ సిబ్బంది బీడీకే సిబ్బంది ఎఎన్ఎమ్ లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**మధిర అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

కార్తీక మాసం పర్వదినాలను పురస్కరించుకొని పుణ్యక్షేత్రాలకు బస్సులు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్ రావు తెలిపారు. అన్నవరం, పంచారామాలు, అరుణాచలం కు సంబంధించిన సర్వీసులు చార్జీల తో కూడిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు మధిర డిపో నుండి పంచరామాలకు, అన్నవరం అదేవిధంగా అరుణాచలానికి(కార్తీక పౌర్ణమి కి) ప్రత్యేక డీలక్స్ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ఈ కార్తీకమాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మధిర నుండి పంచారామాలు అదేవిధంగా అన్నవరానికి డీలక్స్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసిన్నట్లు ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర



ప్రాంతాల ప్రయాణికులు భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. చార్జీ వివరములు: అన్నవరం (ఒకవైపు చార్జీ మాత్రమే) పెద్దలకు : 770/-, పిల్లలకు :430/- పంచారామాలు (రాను పోను కలిపి)పెద్దలకు: 2,000/-, పిల్లలకు: 1,020/- మరిన్ని వివరాలకు 6301151730, 9063412754, 9491357479, 9908166892 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# ఖమ్మం అభివృద్ధికి ముందుండి నడుస్తున్న డైనమిక్ లీడర్

**- డాక్టర్ తుమ్మల యుగంధర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 24:**

ఖమ్మం నగర ప్రజల సమస్యలను సమీపంగా అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్న డాక్టర్ తుమ్మల యుగంధర్ మరోసారి ప్రజా సేవ పట్ల తన అంకితభావాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఆయన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి, వివిధ డివిజన్లలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై పూర్తి వివరాలు కలిగిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ, "ప్రతి డివిజన్‌లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విభాగాలవారీగా గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత క్రమంలో చర్యలు చేపట్టాలి. నగర అభివృద్ధి విషయంలో ఆలస్యం అనేది ప్రజా అసౌకర్యానికి దారి తీస్తుంది," అని అన్నారు.గత వారం రోజుల క్రితం రాష్ట్ర మంత్రి శ్రీ తుమ్మల



నాగేశ్వరరావు కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేటర్లు, స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి ప్రజా సమస్యలను సమీక్షి ంచారని ఆయన గుర్తుచేశారు. ఆ సమావేశంలో వచ్చిన సూచనల మేరకు స్థానిక నాయకులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు.డాక్టర్ యుగంధర్ పేర్కొంటూ, "రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, పారిశుద్ధం, నీటి సరఫరా వంటి అంశాలలో శాశ్వత పరిష్కారాలు కనుగొనడమే మా లక్ష ్యం. నగర ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తప్పక కొనసాగుతాయి," అని అన్నారు.ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందించే, వాటి పరిష్కారానికి చురుకైన చర్యలు తీసుకునే నాయకుడిగా డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం ప్రజల్లో విశ్వాసం నింపుతున్నారు. తన తండ్రి, రాష్ట్ర మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో నగరాభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న కృషి పట్ల ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.డాక్టర్ యుగంధర్ నాయకత్వంలో ఖమ్మం నగరం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. యువనేతగా, ప్రజా నాయకుడిగా ఆయన చూపిస్తున్న చురుకైన వైఖరి నిజంగా




# సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు విరాళాలు సేకరణ

**చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 24 :**



భారత గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ వందల పండుగ సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు నిధి సమకూర్చుకునే క్రమంలో శుక్రవారం మండలంలోని నేరడ గ్రామంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి విరాళాలు సేకరణ ప్రారంభించారు ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోభారత కమ్యూనిస్టు పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు నాయకులు గోగుల ఆదినారాయణ షేక్ దస్తగిరి మట్టా రవి మదర్ సాహెబ్ పెద్ద కృష్ణ కొల్లి రాములు యాకూబ్ సాహెబ్ పాల్గొన్నారు.

# నేడు నాగులవంచలో రక్తదాన శిబిరం

**చింతకాని ప్రభాతవార్త అక్టోబర్ 24 :**

మండల పరిధిలోని నాగులవంచ అంబేద్కర్ సెంటర్లో నేడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కోపురి నవీన్, షేక్ మీరా షాహెబ్ ఒక ప్రకటన లో తెలిపారు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జన్మదినము సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వారి ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన్ని శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు శిబిరాన్ని ఉదయం 8:30 గంటలకు ప్రారంభమై ఒకటిన్నర గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ శిబిరానికి పరిసర ప్రాంతంలో ఉన్న యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూలును పరిశీలించి ఎంఈఓ దామాల పుల్లయ్య

**బోనకల్, ప్రభాతవార్త :**





వారం వారం విజిట్ లో భాగంగా సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ పాఠశాలను సందర్శించడం జరిగింది. స్టాక్ రూము స్టోర్ రూమ్, రైస్ స్టాక్ ను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు అందిస్తున్న ప్రొవిజన్స్ ను పరిశీలించడం జరిగింది. విద్యార్థులతో చదువు విషయంలో తీసుకోవాల్సి న మెలుకువలు తెలియజేయడం జరిగింది. నాణ్యమైన విద్య ,భోజనం అందించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు తెలియజేయడం జరిగింది. వారితో పాటు ఇన్చార్జి ప్రిన్సిపల్ షీలా బేగం. ప్రొవిజన్స్ ఇన్చార్జి సమిత ఉన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.

# పిల్లలకు సమయానికి ఆహారం అందజేయాలి...

**- చాతకొండ అంగన్‌వాడీ కేంద్రం పనులను పరిశీలించిన కలెక్టర్..**

**లక్ష్మీ మ్రదేవిపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**






పిల్లలకు సమయానికి ఆహారం, పాలు, గుడ్లు అందజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. లక్ష్మీ మ్రదేవి పల్లి మండలం చాతకొండలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారుల హాజరు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పర్యవేక్షణ, విద్యా కార్యక్రమాల అమలు విధానాలను సమీక్షి ంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు నిర్వహిస్తున్న రికార్డులను జాగ్రత్తగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించారు. అదేవిధంగా, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు అందించే పోషకాహార పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.



అంగన్‌వాడీ భవనం పరిశుభ్రత, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, నేర్చుకునే సామగ్రి వాడకం వంటి అంశాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు పనితీరు ఆదర్శవంతగా ఉన్నాయి అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది కేంద్రానికి ప్రహరి గోడ ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్‌ను కోరగా, ఆయన వెంటనే హామీ ఇచ్చి త్వరలోనే గోడ నిర్మాణం చెప్పడతాము తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అంగన్వాడి సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేక్ రెస్క్యూ చేయడం గొప్ప విషయం

**- సంతోష్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఓ సర్పం కనిపించడంతో సిబ్బంది, ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మున్సిపల్ కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న సంతోష్ సురక్షి తంగా పామును పట్టి బంధించాడు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ ను అభినందించి ప్రాణధార ట్రస్ట్, స్నేక్ రెస్క్యూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్నేక్ రెస్క్యూ రక్షణ పరికరాల కు అవసరమైన సహకారం తను అందిస్తానని అలాగే జిల్లా కేంద్రంలో స్నేక్ రెస్క్యూ ప్రదర్శన శాల ఏర్పాటు చేస్తే ప్రజలకు విషపూరిత, విష రహిత, అరుదైన సర్పాల పై అవగాహన కలుగుతుందని తెలిపారు. జువాలజీ విద్యార్థులకు, యువతకు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వారికి దీని పై శిక్షణ ఇవ్వాలని సంతోష్ కు సూచించారు. భద్రాద్రి జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావున జిల్లా వ్యాప్తంగా ఇట్టి సేవలు విస్తరింప చేయడం వల్ల సమస్య తగ్గుతుందని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తే భయం పోయి సర్పాలను చంపకుండా వారిని వారు కాపాడుకుంటారని దీనికోసం అవసరమైన పలు అంశాలను సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తగు చర్యలు







# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు - తల్లీ బిడ్డలకు సురక్షితం

**- ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు**

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**




ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉంటారని ప్రసవాలు కలగడం ద్వారా తల్లీ బిడ్డలకు సురక్షి తంగా ఉంటారని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు అన్నారు. శుక్రవారంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ, తెలంగాణ వైద్య విధాన పరిషత్ సంయుక్తంగా మధిర రిక్రియేషన్ క్లబ్ లో మధిర ప్రభుత్వ హాస్పటల్,పీ.హెచ్.సీ. బనిగండ్లపాడు, మాటూరుపేట, దెందుకూరు వైద్యాధికారులు, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ ఆఫీసర్స్ తో ప్రభుత్వ హాస్పిటలలో సుఖ ప్రసవాలు పెంచాలి అనే విషయం మీద సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర సివిల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కనకపుడి అనిల్ కుమార్ అధ్యక్షుతన ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున జిల్లా మాత శిశువు సంరక్షణ ప్రోగ్రాం మరియు జిల్లా అసంక్రమిత ( ఎన్ సి డి ) వ్యాధుల నివారణ అధికారి అధికారి డాక్టర్ రామారావు ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రత్యేక ద్రుష్టిపెట్టి డాక్టర్ లు సాధారణ ప్రసవాల సంఖ్య లు పెంచాలని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది, సూపర్వైజర్ క్యాడర్ లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెచ్.ఈ.ఓ. లు, నర్సింగ్ ఆఫీసర్లు అందరూ ప్రతి గర్భిణీ స్త్రీకీ సంపూర్ణంగా ఆరోగ్యసేవలు అందించాలని సూచించారు. మధిర ప్రభుత్వ హాస్పిటల్లో త్వరలో (లేబర్ రూం ) థియేటర్ లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి నార్మల్ డెలివరీస్ ల సంఖ్య పెంచే ప్రయత్నలు చేయాలనీ, వీలైనంతవరకు ప్రతి కాన్పును నార్మల్ డెలివరీ చేయాలనీ, అవసరమైన వారికి మాత్రమే తప్పనిసరి పరిస్థితుల్లో సిజెరియేన్ ఆపరేషన్ లు నిర్వహించాలని, మధిర హాస్పిటల్ సివిల్ సర్జన్, గైనకాలజిస్టు డా. ప్రసన్నజ్యోతి ఆధ్వర్యంలో ఏ.ఎన్.సి. స్కానింగ్ సౌకర్యంతో పాటు గర్భిణీ స్త్రీలకు 5వ, 7వ నెలలో ప్రత్యేక చెకప్ లు తప్పకుండా చేయాలనీ, అన్ని పీ.హెచ్.సీ. ల నుండి మధిర ప్రభుత్వ హాస్పటల్ కు ప్రభుత్వ వాహనాలు, అంబులెన్స్ ల ద్వారా రవాణా సౌకర్యం కల్గించాలని, గర్భిణీ స్త్రీలకు ప్రతినెలా షుగర్,బి.పి టెస్టులు నిర్వహించాలని,సంపూర్ణ వ్యాది నిరోధక టీకాల కార్యక్రమంలో లబ్ధిదారులకు వేయవలసివ్యాధి నిరోధక టీకాలను తప్పకుండా అదే నెలలో వేయాలని, పి.హెచ్.సి. లకు ఇచ్చిన టార్గెట్ లను తప్పక పూర్తిచేయాలని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యంతో పాటు వారు ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖ ప్రసవం జరిగేలా రిజిస్టర్ ఐన మొదటి నెల నుండి ప్రసవం అయ్యే వరకు, ఏ.ఎన్.ఎం , ఆశ కార్యకర్తలు జాగ్రత్తగా మాతా శిశు సంరక్షణ ( ఎంసీపీ) కార్డ్ లో వివరించిన అన్నిరకాల ల్యాబ్ పరీక్షలు, డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి అందులో నమోదు చేయాలనీ డా. రామారావు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనిల్ కుమార్, పీ.హెచ్.సీ. డా. వీరబాబు, డా. పృథ్వి రాజ్, డా. ప్రశాంత్, డా.రామ్మోహన్ నాయక్, డా. మోదుగు వెంటేశ్వర్లు, డా.శ్రీనివాస్ రావు, డా.షహనాజ్, పారామెడికల్ సిబ్బంది, ఆశ నోడల్ పర్సన్ లు, పల్లె దవఖాన సిబ్బంది బీ.డీ.కే. సిబ్బంది, ఏ.ఎన్.ఎం .లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్చార్జి పాలనలో కల్లూరు మున్సిపాలిటీ

**- ఇబ్బందుల్లో ప్రజలు.**

**కల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

కల్లూరు నూతన మున్సిపాలిటీలో ఇన్చార్జి అధికారిపై పరిపాలన వల్ల 20 వార్డుల్లో ఉన్న 26,000 మంది ప్రజలు గత ఐదు నెలల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. మే నెల 28 నుంచి ఏర్పడిన కల్లూరు నూతన మున్సిపాలిటీ లో ఏడు గ్రామ పంచాయతీలు విలీనం చేయగా వాటిని 20 వార్డులుగా నిర్ణయించారు .వాటికి నలుగురు వార్డ్ ఆఫీసర్లు ఉంటూ ఉన్నారు. ఒక మేనేజర్ పరిపాలన కొనసాగిస్తున్నారు. దీనికి కమిషనర్ గా మధిరనుంచి ఇంచార్జ్ పరిపాలన కొనసాగిస్తూ ఉంటారు. ఇతను వారానికి పది రోజులకు ఒకసారి చుట్టపు చూపుగారు వస్తూపోతూ ఉంటారు. పరిపాలన విధానంలో పారిశుద్ధం ,పాగింగ్ ,ఇంటి పన్నులు కిందిస్థాయి ఉద్యోగులు పనులు నిర్వహణ పర్యవేక్షణ చేసేవారు కొరతగా ఉండటంతో పరిపాలనలో కుంటూ పడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వార్డు అధికారులు వార్డు కార్యాలయాలకు అందుబాటులో లేక పరిపాలనలో పర్యవేక్షణ లోపం తోపాటు మున్సిపాలిటీలో గత రెండు నెలల నుంచి డోజర్ యంత్రం మూలన పడిన పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. కమిషనర్ మధిర నుంచి కల్లూరు రాకపోకలు 10 రోజులకు వారం రోజులకు వస్తూపోతూ ఉండటం పరిపాలనలో అన్ని వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి లేకపోవడం వలన పరిపాలన కుంటుపడుతూ వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. 20 వార్డులలో పారిశుధ్యం ఫాగింగ్ పూర్తిగా లోపించిందని రిజిస్ట్రేషన్ కూడా ఆలస్యం జరుగుతుందని తెలుపుతున్నారు. ఈ విషయమై మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావును వివరణ కోరగా కమిషనర్ వారంలో ఒసారి వస్తారని మిగతా రోజుల్లో నేను అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు.



## యువత రాజకీయాల్లోకి రావాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి తగిన గుర్తింపు
- నేటితరం యువత చైతన్యం కావాలి
- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ పిలుపు




**ఖమ్మం అక్టోబర్ 24, ప్రభాతవార్త :**

రాజకీయంలో రాణించాలనుకునే యువతకు తమ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఇతర ఎన్నికల్లో జరిగిన ఆ ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బి ఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ మరింత బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే అనేక జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నామని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు తమ పార్టీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, ప్రజలకు సేవ చేయాలని దృక్పథం కలిగి ఉండాలని అటువంటి వారిని తమ పార్టీ సంపూర్ణంగా ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపినర్, ఐ ఐ ఎస్ రిటైర్డ్ అధికారి కునపరెడ్డి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర నేతలు స్టీవెన్, మేకల సారయ్య, చెరుకూరి రత్నరాజు, జాను ప్రభాకర్, జన్ను జాన్ తదితరులు పాల్గొన్నారు.




## అనాధ శవాలకు అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 24(ప్రభాతవార్త):**



అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు అనాధ శవాలకు అంత్యక్రియ శుక్రవారం నిర్వహించారు. ఇటీవల నాలుగు రోజుల క్రితం వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో లభ్యమైన గుర్తు తెలియని మృతదేహాలను పోలీసు వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చరీలో భద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహాల కొరకు ఎవరూ రానందున గుర్తుతెలియని అనాధ శవాలుగా భావించిన పోలీసు వారు మృతదేహాలను అంత్య క్రియలు చేయుట కొరకు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా మృతదేహాలను మార్చురి నుండి పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేసుకొని బల్లేపల్లి వైకుంఠధామంలో దహన సంస్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నాగులచవితి

- ప్రకృతి ఆరాధనలో భాగంగా నాగదేవతను పూజిస్తారు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**



దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ జరుపుకుంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధరమైనది. కనుక దానిని దైవస్వరూపంగా భావించి మన పూర్వీకులు చెట్టును. పుట్టను, రాయిని, రప్పను, కొండ ను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలాసమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూ వస్తున్నారు. ఇదే మన భారతీయ సంస్కృతిలోని విశిష్టత. నిశితంగా పరిశీలిస్తే అందులో భాగంగానే నాగుపాము ను కూడా నాగరాజుగా. నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనం చేసే క్రిమికీటకాదులను తింటూ, పరోక్షంగా రైతుకు పంట నష్టం కలగకుండా చేస్తాయట. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి. మన పురాణాలలో నాగులచవితి గురించి ఎన్నో గాథలు ఉన్నాయి. దేశమంతట పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగులచవితి నాడు నాగేంద్రుని శివభావముతో అర్చిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం. ఈ మానవ శరీరమనే



పుట్టుక తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటూ ఉంటారు. మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను వెన్నుబాము అని అంటారు. అందు కుండలినీ శక్తి మూలాధారచక్రంలో పాము ఆకారం వలెనే ఉంటుందని యోగాశాస్త్రం చెబుతుంది. ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సా ర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో సత్వగుణ సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు నాగులచవితి రోజున ప్రత్యక్షంగా విషసర్ప పుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివసించే శ్రీమహావిష్ణువు నకు తెల్లని అది శేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసేదే. ఈ నాగుపాము పుట్టలో పాలు పోయుటలో గల అంతర్యమని చెప్తారు పెద్దలు. నాగుల చవితి రోజు ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజను చేసి చలిమిడి, చిమ్మిలి(నువ్వులతో చేస్తారు). అరటిపళ్ళు. తాటి బుర్రగుంజు, తేగలు మున్నగునవి నివేదన చేస్తారు. ఆ సందర్భంగా పుట్ట వద్ద దీపావళి నాడు మిగిలిన మతాబులు, కాకరపువ్వోత్తులు, టపాసులు మొదలైనవి చిన్నపిల్లలు ఎంతో సంతోషంగా కూడా కాలుస్తారు. మన భారతీయుల చాలా ఇళ్ళలో ఇలవేల్పు సుబ్రహ్మణేశ్వరుడే ఆరాధ్య దైవంగా వ జిస్తారు. కాబట్టి వారి పేరును చాల మంది నాగరాజు, ఫణి, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు వగైరా పేర్లు పెట్టుకుంటున్నారు

## ఎస్‌బిఐటి విద్యార్థికి రూ.2 లక్షల ఆర్థిక చేయూత

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 24, ప్రభాతవార్త:**



ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి అప్పికట్ల సాయికిరణ్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత ఫిబ్రవరి నెలలో జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన అప్పికట్ల బాలకృష్ణ వ్యవసాయ పనులలో ప్రమాదవశాత్తు మృతి చెందటంతో విద్యార్థి చదువులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా నేషనల్ ఇన్సు రెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి ని ధైర్యపరుస్తు, కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడుగా ఉంటుందని భరోసానిచ్చారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల లేదా ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంబిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. కళాశాలలోని ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ మరియు పి.జి. విద్యార్థులందరికి ప్రతి సంవత్స రం ప్రమాదభీమా పథకాన్ని కళాశాల యాజమాన్యం పునరుద్దిస్తున్నా రని కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## తల సేమియా వ్యాధిగ్రస్తులకు రఘునాథపాలెం మండల సీఐ షరీఫ్ ,కాంగ్రెస్ నాయకులు రక్తదానం

**రఘునాథపాలెం అక్టోబర్ 24 ప్రభాతవార్త:**



పోలీసుల సంస్మరణ సభ పురస్కరించుకొని తల సేమియా వ్యాధిగ్రస్తులకు రఘునాథ్ పాలెం మండలం సిఐ ఇస్మార్ట్ షరీఫ్ ఆధ్వర్యంలో చిమ్మపూడి గ్రామపంచాయతీ సంబంధించిన కాంగ్రెస్ నాయకులు రక్త దానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఏ సి పి రమణ కుమార్ రఘునాథపాలెం మండలం పోలీస్ స్టేషన్ సిఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై నరేష్ , ఎస్ఐ తేజేశ్వర్ రెడ్డి గ్రామ నాయకులు గుండ్ల గోవర్ధన్ పొన్నం యాదగిరి సల్ల రమేష్ జూనియర్ బోయిన నవీన్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించని ఏజెన్సీలు

**కల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామంలో విద్యార్థులకు మెనూ పాటించక ఇబ్బందులు పడుతున్నట్టు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. మెనూ పాటించని ఏజెన్సీ ని మార్చాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. నీళ్ల చారు, గుడ్డు మాయం, కూరగాయల కూర మాయం, ఒక సొరకాయ ముక్క, రెండు పచ్చి మిర్చి, రెండు మిరపకాయలు తో ప్రభుత్వ లక్ష్యానికి నీరుగారుస్తున్న ఏజెన్సీ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారి నీ కోరుతున్నారు.



# రైతుల కంట కన్నీ(నీ)రు

## - చేతికి వచ్చిన పంట రైతులకు దక్కేనా

## - రైతుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వానలు





**పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 24:** మండల వ్యాప్తంగా గత కొద్దిరోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షలకు వరి పంటే కాకుండా వాణిజ్య పంటలైన పత్తి,మిరప పంటలు సైతం నీట మునిగి రైతుల కంట కన్నీరు మిగులుతుంది. పత్తి పంట దిగుబడి రాకపోవడంతో రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మిరప మొక్కలు నాటి నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు నీరు నిల్వ ఉండి మొక్కలు కుళ్ళిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మండల వ్యాప్తంగా వరి పంట పండించే రైతులు ఎక్కువగా ఉన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు పంట నేలకు ఒరిగి ధాన్యం రాలటమే కాకుండా పంటపై నీరు చేరడంతో మొక్కలు వచ్చి అరకొరగా వచ్చిన దిగుబడి సైతం చేతికి అందక తెచ్చినప్పుడు తీరక రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. పండిన పంటను కోసిన పంటలను వానల నుంచి కాపాడుకోలేక రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. పంట పండి ఇంటికి వచ్చే సమయంలో కురుస్తున్న అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోలేక రైతుల ఆందోళన చెందుతున్నారు. వరుసగా మిరప పంట వేస్తున్న రైతులు ఈ ఏడాది సైతం పంట మొదటి దశలోనే గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నష్టాలు చవిచూస్తున్నారు.ఈ ఏడాదైనా మిరప పంట దిగుబడి పెరిగి చేసిన అప్పులు తీరుతాయని ఆశపడ్డ రైతులకు అకాల వర్షాలతో కన్నీరే మిగిలింది. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన

## - ముమ్మరంగా వాహన తనిఖీలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రోహిత్ రాజు ప్రారంభించిన "చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డ్రగ్స్ వినియోగం వలన వ్యక్తిగతంగా, సామాజికంగా జరిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### - విస్తృత తనిఖీలు

నిషేధిత భారత కమ్యూనిస్టు పార్టీ ( మావోయిస్టు ) ప్రకటించిన బంద్ లో భాగంగా సిఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ఆపి ఆరా తీశారు. వారి వద్ద ఉన్న సామాన్లను బ్యాగులను, ఐడెంటి కార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

# డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు

## - 4 అంశాలపై వినతిపత్రం అందజేత

## - ఫిర్యాదు అంశాలను పరిశీలిస్తానని డిజిపి హామీ

**ఖమ్మం, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా నాయకత్వం రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి (డీజీపీ)ని నేరుగా సంప్రదించింది. శుక్రవారం హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కోఇన్చార్జ్ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి, నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. మొదటగా, అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రెండవ అంశంగా, పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిరక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. మూడవదిగా, ఖమ్మంఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని నేతలు తెలిపారు. గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని వారు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. చివరి అంశంగా, ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని నేతలు వివరించారు. ప్రధానంగా ఖమ్మం పట్టణంలో కళాశాలలు, పాఠశాలలను అడ్డాగా చేసుకుని గంజాయి వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా తిరుగుతుందని బీజేపీ తరఫున ఫిర్యాదు చేశారు. డీజీపీ వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినారు. జిల్లాలో చట్టవ్యవస్థను కాపాడి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు.

# చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం అంశంపై అవగాహన

## - పోలీస్ స్టేషన్ యొక్క పనితీరుపై విద్యార్థులకు స్పష్టత

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రోహిత్ రాజు ప్రారంభించిన "చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భద్రాచలం పట్టణ వ్యాప్తంగా గల కళాశాల, పాఠశాలలోని విద్యార్థి విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డ్రగ్స్ వినియోగం వలన వ్యక్తిగతంగా, సామాజికంగా జరిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా విద్యార్థులను పట్టణ స్టేషన్ కు తీసుకుని వెళ్లి స్టేషన్ యొక్క పనితీరును, పోలీసులు నడవడికను, చట్టాల యొక్క అమలును వివరించారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థిని, విద్యార్థులు సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు సతీష్, రామకృష్ణ, శ్యాం ప్రసాద్, పోలీస్ సిబ్బంది, ఆయా కళాశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24:**



ప్రతిఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చైతన్యం - డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా దుర్గా ఓబీకంపెనీలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సుతో పాటు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు.మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయని, సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించే విధంగా ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాలన్ని చోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉండడం, విక్రయించడం, ఉపయోగించడం నేరం అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. తొలుత డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నగేష్, దుర్గా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 24:** మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 26 మంది లబ్ధిదారులకు రూ.11.26లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలి

## - టీయూసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి



**ఇల్లందు రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త :**

మునిసిపల్ కార్మికులకు ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని టీయూసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షా వలి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మున్సిపల్ మేనేజర్ అంకుషావలికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు పూర్తి చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు జరిగితే కార్మికులతో బ్లీచింగ్ పొడర్లు చల్లించే పని చేయించుకుంటూ వారి శ్రమను గుర్తించకపోవడం సమంజసం కాదన్నారు. మున్సిపాలిటీకి ప్రభుత్వం ఫండ్ రిలీజ్ చేసి బకాయిలను ఇవ్వాలన్నారు. కార్మికుల వేతనాలు చెల్లించేందుకు మునిసిపల్ అధికారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల గురునాథం, నాయిని కృష్ణ, భారతి, దుర్గ, మహేష్, సదా, రాజమ్మ, రాజు, భూలక్షి ౣ, వెంకన్న, కుమార్, వీరస్వామి, నందు, మీనా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

## - ఇల్లందు డీఎస్పి చంద్రభాను



**ఇల్లందు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :**

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. శుక్రవారం పట్టణంలోని అయిత వారి ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లు, హామాలీలకు డ్రగ్స్ పై యుద్ధం చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 15 నుండి వచ్చేనెల 15 వరకు ప్రతిరోజు డ్రగ్సు పై చైతన్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. డ్రగ్స్ రవాణా, అమ్మకాలు, కొనుగోలు, సేకరించడం, సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుదాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్సై సూర్యం, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను మరమ్మత్తులు చేయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం

## - జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రాజేందర్



**ఇల్లందు రూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త :**

రోడ్లను మరమ్మత్తులు చేయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా గ్రంథాలయ సమస్త మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలో గల ఇల్లందుఖమ్మం రహదారిపై ఉన్న రోడ్డు గుంతలపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆ రెండేళ్లు పూర్తి కావస్తున్న రోడ్ల మరమ్మత్తులపై నిరక్ష ్యం వహిస్తుందన్నారు. రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడి వర్షపు నీరు గుంతల్లో చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాహనాల మీద టాక్సీలో విధిస్తూ డబ్బులు వస్తువులు చేస్తున్న ప్రభుత్వం మరమ్మత్తులు చేయించడం తత్వారం వహిస్తుందో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ .రంగనాథ్, నాయకులు అబ్దుల్ నబీ, ఉపేందర్, శివ, రవి, శేఖర్, శ్రీను ,ఇమ్రాన్, పోషం, రాందాస్, లవకుశ తదితరులు పాల్గొన్నారు.

# దళిత, బహుజనుల సమస్యలపై పోరాటం సాగించాలి

## - తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్



**ఇల్లందు, అక్టోబర్ 24 ప్రభాతవార్త :**

దళిత, బహుజనుల సమస్యలపై సంఘం ముందుండి పోరాటం సాగించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఇల్లందు పట్టణానికి చెందిన మునుగులేటి వీరస్వామి మాదిగను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలకు ఎలాంటి సమస్య వచ్చినా ఐక్యతగా ఉండి పోరాటం సాగించి సాధించుకోవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వీరస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం పెట్టి బాధ్యతను అప్పగించిన శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. సంఘం బలోపేతానికి తన వంతు పోరాటం సాగిస్తానన్నారు. అన్ని రంగాల్లో దళితులు, బహుజనులు అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, శ్రీను, వెంకన్న, వీరస్వామి, నియో తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి జూనియర్ కాలేజ్‌లో ఆకస్మిక తనిఖీ



**టేకులపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

టేకులపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్. వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఇప్పటివరకు ఎఫ్ ఆర్ ఎస్ కానీ విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ చేయించగలరని ప్రతిరోజు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని డ్రాప్స్ ను తగ్గించాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కష్టపడ్డ వారికి ఫలితం తప్పకుండా లభిస్తుందని తెలిపారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచన రాణి, అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ, యాకూబ్, శ్రీనివాసరావు, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది గిరి ప్రసాద్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# స్థానిక ఎన్నికలు వెంటనే నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేయండి

## - నోముల భానుచందర్



**టేకులపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం లో స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేయలని ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ ) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసిన దాదాపు రెండు సంవత్సరాలు కావస్తోంది . అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించక పోవడం తో గ్రామాల్లో ఎక్కడ పారిశుద్ధం అక్కడే పేరుకుపోయిన దుస్థితి రాష్ట్రం లో రిజర్వేషన్ సమస్య ను వెంటనే పరిష్కారం అయ్యే విధం ప్రయత్నం చేయాలి.లేని ఎడల పాత పద్ధతుల్లో నే ఎన్నికలు వెంటనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరరు. గ్రామలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. ఈ దేశం అభివృద్ధి పథం లో ముందు సాగుతుందని అయన అన్నారు.ఎన్నికలు నిర్వహించకపోడం ద్వారా గ్రామ పంచాయతీ లకు రావలసిన కేంద్ర, రాష్ట్ర నిధులు రాకపోవడం ద్వారా గ్రామాల్లో సరియైన వీధి లైట్లు,బ్లీచింగ్,కాలువ పనులు అనేక సమస్యలతో గ్రామాలు ఉన్నాయి. కానుక స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, అక్టోబర్, 24 ప్రభాతవార్త :**



పట్టణంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. శుక్రవారం ఇల్లందు మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో రానున్న రెండు మూడు రోజుల్లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేపట్టబోయే శిలాఫలకాలు, శంకుస్థాపన పనులను ఎమ్మెల్యే పర్యవేక్షి ంచారు. మంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు కార్యకర్తలు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీ ఈ మురళి, ఏ ఈ అలీ, వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, నాయకులు దొడ్డా డేనియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, శ్రీనివాసరావు, గందే సదానందం, తాటి బిక్షం, కిరణ్, కొక్కు నాగేశ్వరరావు,, హరినాథ్ బాబు, సైదుల్ మియా, శంకర్, రామకృష్ణ, శ్రీను, మేకల శ్యామ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం డిపో నుండి అన్నవరం పంచారామాలకు ప్రత్యేక బస్సులు

**టేకులపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** కార్తీక మాసం పురస్కరించుకొని కొత్తగూడెం డిపో నుండి అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రాజ్యలక్షి ౣ ఒక ప్రకటనలో తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 26 ఆదివారం రాత్రి 9 గంటలకు పంచారామాలు అన్నవరం ల లు బస్సులు బయలుదేరతాయని, అన్నవరం కు డీలక్స్ సర్వీసు పంచారామాలకు సూపర్ లగ్జరీ సర్వీసులు ఏర్పాటు చేస్తామని తెలియజేసినారు.ఈ అవకాశాన్ని టేకులపల్లి మండల ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వి. బి. ఓ ఇసనపల్లి.శామ్యూల్, టేకులపల్లి మండలం నుండి నోముల. భాను చందర్, గురుమూర్తి, సతీష్, సుధీర్ కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు. బుకింగ్స్

## కృషి వాస్ యాప్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం

దమ్మపేట, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలని ముఖ్య ఉద్దేశంతో రూపొందించిన కృషి వాస్ ప్రోసస్ యాప్‌పై మండల పరిధిలోని మల్లారం రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కృషివాస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ కృషి వాస్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ విష్ణు అర్జున్




రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ ప్రోసస్ యాప్ ద్వారా సాగు చేయు పంటలలో మనకు కంటికి కనిపించక ముందే సాటిలైట్ ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. ఈ కృషి వాస్ ప్రాసెస్ యాప్ ద్వారా రైతుల పొలాల్లో సమస్యలను వెంటనే గుర్తించి ఈ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయటం వలన దానికి సంబంధించిన నివారణ చర్యలను కూడా ఆ యాప్ ద్వారా సూచించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా పామాయిల్ సాగులో రైతులకు ఈ యాప్ ఎంతగానో




ఉపయోగపడుతుందని కావున రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అశ్వారావుపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు మాట్లాడుతూ ఈ విధంగా ఏఐ పరిజ్ఞానం వినియోగించి వ్యవసాయ పంటలలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపటం వలన రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారి రవికుమార్, మండల వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు కేశవరావు, దీప్తి, అను బాబు, వినోద్ రైతులు పాల్గొన్నారు.

## పువ్వాళ్ల దుర్గా ప్రసాదును సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు

అక్టోబర్ 24 వైరా (ప్రభాతవా

వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలానికి నూతన కమిటీని నియమించిన తర్వాత మార్కెట్ కమిటీ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ను శాలువాతో సత్కరించి మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి అడుగుజాడల్లోనే మీ అందరి సూచనలు మేరకు మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన గంగారావును దుర్గాప్రసాద్ అభినందించారు రైతుల మనోభావాలకు అనుగుణంగా వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా మార్కెట్ కమిటీ సిబ్బంది చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ ముళ్ళపాటి సీతారాములు తోటకూర శ్రీకాంత్ ఓబీసీసెల్ అధ్యక్షులుపువ్వుకాయల వీరభద్రశీలం చంద్రశేఖర్ రెడ్డి, పమ్మి అశోక్ శ్రీకాంత్, తోటకూర గోపి షేక్ సైదా తోటకూర వీరబాబుమిట్టపల్లి సతీశ్ పూయ్యరి నాగేశ్వరావుమేడూరి రామారావు చీమల రాకేష్ పాల్గొన్నారు



## సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు

### యంత్రపరికరాలకు దరఖాస్తు చేసుకోండి

### ఏవో చంద్రశేఖర్ రెడ్డి

దమ్మపేట, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

2025!!26 సంవత్సరానికి గాను వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పలు రకాల పనిముట్లు అందజేస్తుందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సన్నకారు, చిన్నకారు రైతులు 5ఎకరాల లోపు ఉన్న రైతులకు 50శాతం సబ్సిడీతో, 5ఎకరాల పైబడి ఉన్న రైతులకు 40శాతం సబ్సిడీతో బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటావేటర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, డిస్క్ హరోస్, కల్టివేటర్, స్ట్రా బేలర్స్, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్, బండర్ ఫార్మరు తదితర పరికరాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున రైతులు పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రాలు తదితర వివరాలతో సంబంధిత ఎఇఓకి అందజేయాలని సూచించారు. కావున మండలంలోని రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ పేర్కొన్నారు.



## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇజిఎస్ వర్కర్స్‌కు పనిముట్ల పంపిణీ

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ నేడు అనగా శనివారం అశ్వారావుపేట పట్టణంలోని పర్యటించనున్నారు. ఈ క్రమంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే వర్కర్స్ కు మంజూరి కాబడిన పనిముట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. కావున ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కోరారు.



## నారంవారిగూడెంలో ఉద్యాన విద్యార్థుల భాగస్వామ్య సదస్సు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక సదస్సును శుక్రవారం నిర్వహించారు. గ్రామీణ హార్టికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ సదస్సులో విద్యార్థులు వివిధ రకాల ఆకృతులతో గ్రామానికి సంబంధించిన వివరాల గురించి రైతులకు వివరించారు. గ్రామంలోని జనాభా, కాల క్రమం, పంటల ప్రాధాన్యత, కదలిక పటం, నేలల రకాలు, గ్రామ పటం మొదలగు అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన స్థానం అశ్వారావుపేట రీసెర్చ్ అసోసియేట్ వి మోనిక, విద్యార్థులు కృష్ణ నాయక్, వంశీ, నాగేష్, ధర్మతేజ, సురేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.







## డివైడర్ నిర్మాణ పనుల నాణ్యత బట్టబయలు

### జెసిబి స్వల్పంగా తగిలి కూలిన సెంట్రల్ లైటింగ్ పోల్

### డివైడర్ పనుల నాణ్యత పై ప్రజల ఆగ్రహం

దమ్మపేట రూరల్ అక్టోబర్ 24 (ప్రభాతవార్త :

దమ్మపేట మండల కేంద్రంలోని జయలక్ష్మి థియేటర్ వద్ద డివైడర్ లో నిర్మించిన సెంట్రల్ లైటింగ్ పోల్ గుర్తుతెలియని జెసిబి స్వల్పంగా తాకడంతో నేలకు ఒరిగిందని స్థానికులు తెలిపారు. కోట్లాది రూపాయల





ప్రజాధనంతో మండలపల్లి జాతీయ రహదారి నుండి దమ్మపేట జయలక్ష్మి థియేటర్ వరకు చేపట్టిన డివైడర్ నాసిరకం పనులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం స్తంభాల పునాది జరగలేదని, లోతు తక్కువతో పాటు నాసిరకం కాంక్రీట్, సిమెంటు వాడినట్లు నిర్మాణ సమయంలోనే ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. లోతు తక్కువగా ఉండటం నాణ్యమైన కాంక్రీట్ వాడకపోవడంతో పునాది నుంచి సులభంగా స్తంభం లేచి ప్రమాదానికి దారి తీసిందని స్థానికులు ఆరోపించారు. డివైడర్ నిర్మాణ పనులలో నాణ్యత పై వార్తా పత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. నాణ్యత పై అధికారులు స్పందించకపోవడంతో మరో సంఘటన జరిగింది. తక్షణమే ఉన్నతాధికారులు డివైడర్ పనులపై దృష్టి సారించి నిర్మాణ పనుల నాణ్యతను తనిఖీ చేసి కాంట్రాక్టర్, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమీషనర్ నాగరాజు



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 24 (ప్రభాతవార్త):

స్థానిక పురపాలక కమిషనర్ బి నాగరాజు పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం పర్యవేక్షి ంచారు. పట్టణంలోని రింగ్‌రోడ్ సెంటర్, పాత మండల పరిషత్ కార్యాలయం ఆవరణ, ప్రధాన రహదారును పరిశీలించిన ఆయన మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణంలో పారిశుద్ధం లోపం లేకుండా ప్రతీ ప్రధాన ప్రాంతంలో శుభ్రంగా ఉంచాలని, చెత్త ఎక్కడ కనిపించకూడదని అన్నారు.

## అనారోగ్యంతో 9వ తరగతి విద్యార్థిని మృతి..

కూసుమంచి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త) :

కూసుమంచి ఉన్నత పాఠశాలలో చదువుతున్న గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని గంధం నవ్య అనారోగ్యంతో శుక్రవారం తుదిశ్వాస విడిచింది. నవ్య పార్థివదేహానికి ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నివాళి అర్పించారు. తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నవ్య తల్లిదండ్రులకు పాఠశాల తరఫున పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో

# నిర్వాసితులకు మార్కెట్ రేటు చెల్లించాలని డిమాండ్




### ఎకరానికి రూ.91 లక్షలు ఇంటి స్థలానికి
### గజానికి ఇరువై వేలు చెల్లించాలి
### గ్రామసభలో నిర్వాసితులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు వినతి

**కారేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**
డోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల్లో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులందరికీ మార్కెట్ రేటు ప్రకారం చెల్లించి న్యాయం చేయాలని భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరికి కారేపల్లి భూ నిర్వాసితులంతా వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రైల్వే లైన్ డబ్లింగ్ భూ నిర్వాసితుల తో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాల్గొని భూసేకరణ నిబంధనలను వెల్లడించారు. భూ నిర్వాసితులు ఇచ్చిన విన్నపాలను కూడా ఉన్నతాధికారులకు నివేదిస్తానని గ్రామసభలో తెలిపారు. వివరాల్లో కెళితే రైల్వే డబ్లింగ్ ట్రాక్ క్రింద సింగరేణి గ్రామం(కారేపల్లి రైల్వే స్టేషన్) పరిధిలో సుమారు 80 మందికి చెందిన సాగు భూములు, ఇండ్ల స్థలాలు పోతున్నాయి. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వ సూచించిన విధంగా నామ మాత్రం పరిహారంతో భూములు తీసుకోవాలని



ప్రయత్నిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. సింగరేణి రెవిన్యూ గ్రామ పరిధిలో ఎకరా భూమి సుమారు. రూ. 50 లక్షలు పైబడి కొనుగోలు, అమ్మకాలు సాగుతున్నాయి. ఇంటి స్థలాలు గజం కనీస ధర రూ.10 వేలు పలు పలుకుతుందని తెలిపారు. రైల్వే డబ్లింగ్ ట్రాక్ నిర్వాసితులమైన మేము అందరు పేదవారమని మాకు ఈ భూమి పోతే వేరే ప్రాంతంలో కొనుగోలు చేయాలంటే మా స్థాయికి మించిన దన్నారు. దీంతో మా జీవనోపాధి కోల్పోతున్నామని ఇండ్లు సైతం ఖాళీ చేసి వేరే ప్రాంతంలో స్థలాలు కొనుగోలు చేసి కట్టుకోవాలన్న మాకు అంత ఆర్థిక స్తోమత లేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ గ్రామసభలో తహసిల్దార్ రమేష్, రైల్వే జేఈ శ్రీకాంత్, ఏవో అశోక్, సర్వేయర్ కిరణ్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

### మహిళల రక్షణ కోసం షి టీమ్ విద్యార్థినీల
### అవగాహన సదస్సులో ఎస్సై రామారావు



**వైరా అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**విద్యార్థినీలు చదువుతోపాటు ధైర్యంగా ముందుకు సాగాలి అని వైరా ఎస్సై పుష్పాల రామారావు అన్నారు, శుక్రవారం వైరా మండలం మునసలమడుగు సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం రెండో ఎస్ఐ పవన్, కానిస్టేబుల్ జ్యోతిర్మయి తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ విద్యార్థినిలు చాలా ధైర్యంగా ఉండాలని ఏది మంచి ఏది చెడు అనేది గ్రహించాలని మీ ధైర్యమే మిమ్మల్ని కాపాడుతుందని, మీ చదువు మీ విజ్ఞానాన్ని పెంచడంతోపాటు సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉండడానికి తోడ్పడుతుందన్నారు. ప్రతి విద్యార్థి సోషల్ మీడియా ప్రభావాలకు లోను కావద్దని ముఖ్యంగా సదువుపై దృష్టి సాధించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎవరైనా మీ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మీ స్నేహితుల పట్ల తప్పుగా ప్రవర్తించిన అలాంటి వారి పట్ల ఎదురు తిరిగి మాట్లాడుతూ ధైర్యంగా పోలీసులకు తోటి విద్యార్థులకు స్నేహితులకు ఉపాధ్యాయులకు వారి సమాచారాన్ని అందించాలన్నారు.ఎవరైనా మీ పట్ల చెడుగా ప్రవర్తిస్తున్నారని తెలిస్తే వెంటనే వారికి ఫుల్ స్టాప్ పెట్టి విధంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళల అభ్యున్నత కోసం రక్షణ కోసం తెలంగాణ పోలీస్ షి టిమ్ ను ప్రజలకు అందుబాటులో ఉంచుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ లేదు

### డాక్టర్ కాపమురళీకృష్ణ
### శిక్షణ డి.ఎస్.పి లక్ష్మీ సాహితీకి వేద పండితులు
### క్లబ్బు నిర్వాహకులు సన్మానం

**వైరా అక్టోబర్ 24 (ప్రభాతవార్త):**
వైరా మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు లీలా సుందరయ్య నగర్ లో నివాసం ఉంటూ గ్రూప్ వన్ లో డీఎస్పీ ఎంపికై గా శిక్షణకు వెళుతున్న లక్ష్మీ సాహితీని.వైరాలోని శ్రీ సత్యసాయి వేద పాఠశాల లో స్థానిక లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్బుఆధ్వర్యంలో వేద పండితులు క్లబ్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.వేద పాఠశాల ప్రధాన పండితులు దుర్భాకుల కుమారశర్మ అవధాని వేద మంత్రోచ్ఛరణతో సాహితీని ఆశీర్వదించి సన్మానిం చారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ముందుకెళ్లాలని దీవించారు. అనంతరం వైరా లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీఎస్పీ లక్ష్మీసాహితీని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ లయన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి లక్ష్మీసాహితి అంచలంచెలుగా ఎదిగి అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డీఎస్పీగా నియామకం కావడం గొప్ప విషయం అన్నారు ప్రణాళిక బద్ధంగా చదివి తన తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించి విద్యార్థి లోకానికి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. తల్లిదండ్రులు చదివించడానికి ఆర్థిక వ్యయ ప్రయాసాలుఒర్చి కూతురు



అభిరుచి మేరకు విద్యను అందించారని అన్నారు. పట్టుదల అంకితభావంతో కృషి చేయడం తో సంకల్పం ఉంటే సాధించలేనిది ఏమీ లేదనిసాహితీనిరూపించిందని 14 గంటలు చదువుపై దృష్టి సారించి గ్రూప్ వన్ ర్యాంకు సాధించటంఅభినందనీయమన్నారు అనంతరం డిఎస్పీ లక్ష్మీ సాహితి మాట్లాడుతూ తాను పోటీ పరీక్షల్లో నెగ్గటానికి అమ్మానాన్నల కృషి వెన్ను దన్నుగా నిలవడం వల్లనే గ్రూప్ వన్ విజయం సాధించడానికి స్టేట్ సిలబస్ అయినా సిబిఎస్ సిలబస్ అయినా విజయ ప్రస్థానానికి దోహద పడిందన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, వైరా క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, గ్రేట్ విజన్ క్లబ్, సెక్రటరీ వైరా క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, గంగవరపు కిషన్ రాయి, కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఏపూరి రాజారావు, కన్యదారి హనుమయమ్మ, చింతోజు సీత, దుర్భాకుల రాధిక, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ ప్రైమరీ ఆయా, టీచర్ లకు నియామక పత్రాలు అందించిన మండల విద్యాశాఖ అధికారి అబ్రహం

**కొణిజర్ల అక్టోబర్ 24 ప్రభాత వార్త :**





అంగన్వాడీల్లో పిల్లలకు ఆహ్లాదకరమైన ప్రత్యేక తరగతి గదితో పాటు మెరుగైన పోషకాహారం, అభ్యసవిద్యా,క్రీడా తదితర మౌలిక వసతులు కల్పించి విద్యార్థులను తీర్చి దిద్దే లక్ష్య సాధన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన స్కూల్స్ అంగన్వాడీ అనుబంధంతో విద్యార్థులకు పూర్వప్రాథమిక (ఫ్రీ ప్రైమరీ) విద్యకు అంకురార్పన చేయగా కొణిజర్ల మండలంలో చిన్నమునగాల హరిజనవాడ పాఠశాల ఎంపికైంది. కాగా ఇట్టి పాఠశాలలో ఆయా ఇన్స్ట్రక్టర్ (టీచర్ )ల నియామకాలకు సంబంధిత జిల్లా ఆర్డీవో అధికారి పర్యవేక్షణలో ఇంటర్వ్యూలు నిర్వహించి అనంతరం, ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన వారు ఇన్స్ట్రక్టర్ (టీచర్)గా.. కాంపెల్లి కృష్ణ వేణి, ఆయా గా.. కొండూరి సత్యవతి లకు నియామక పత్రాలను శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి అబ్రహం అందించి,అభినందనలు తెలిపి.పిల్లలకు మెరుగైన విద్యా బుద్ధులు నేర్పేలా కృషి చేయాలని సూచించారు.

## సమగ్ర వేతన చట్టం ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలి

### ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి
### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ

**కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ని శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ సమావే శంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు సమగ్ర చట్టం ఏర్పాటు చేయాలని,ఉపాధి హామీ పనిని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లులను తక్షణమే వి డుదల చేయాలని,అర్హులైన పేదలందరి కీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనిడిమాండ్ చేశారు. రేషన్ షాపుల ద్వారా 14 రకాల వస్తువులను పేదలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు మండల కార్యదర్శి బాదావత్ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్య దర్శి ఆమంచి అంజయ్య,రైతు సంఘం నాయకులు రాయల సత్యనారాయణ,సి ఐటియు మాజీ మండల కార్యదర్శి ఆ మంచి అంజయ్, పాపమ్మ, జ్యోతి,రాజేశ్వరి, జయమ్మ,నీలమ్మ,పద్మ,రాధా,సునీత తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు వ్యాధి నిరోధిక టీకాలు వేయించాలి

**ఏన్కూరు,అక్టోబర్ 24, ప్రభాత వార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..కేంద్ర ప్రభుత్వం సహకారంతో పశు వైద్య శాఖ..పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటూ వ్యాధి నివారణ టీ కాలు కార్యక్రమం మండలంలో అక్టోబర్ 15వ తేదీ నుండి..నవంబర్ 14వ తేదీ వర కు జరుగుతుందని ఏన్కూరు పశు వైద్యాధికారి గుమ్మడి సుబ్బారావు తెలిపారు.ఏ డోవ విడత జాతీయ గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా.. మండలంలో పశువుల సంరక్షణ కోసం టీకా వైద్య శిబిరం నిర్వహించారు.ఈశిబిరం లో మండలంలోని నల్ల పశువులు 3000..తెల్ల పశువులు 3500..ఉన్నాయని ఇప్ప టి వరకు తెల్ల పశువులకు 945..నల్ల పశువులకు 2205 టీకాలు వేయడం జరిగింద ని ఆయన అన్నారు.పశువులకు గా లికుంటూ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి అని ఆయన అన్నారు.నాలుగు నెల ల పైబడిన పశువులన్నిటికీ ఉచితంగా గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయ డం జరుగుతుందని అన్నారు.పశువుల ఆరోగ్య సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసు కోవడం చాలా అవసరమని..రైతులు ఖచ్చితంగా మార్గదర్శకాలను అనుసరిస్తే వ్యా ధి ప్రభావాన్ని తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్య క్రమములో పశు సమర్ధక శాఖ సిబ్బంది,జయరాజు,నర సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై వర్క్ షాప్...

సత్తుపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గంగారం లోనిస్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ,ట్రిపుల్ ఈ మూడవ, నాలుగవ సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీ పై 3రోజుల వర్క్ షాప్ ను యన్.కార్తీక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఆర్ డిఐఓ)హైదరాబాద్ వారి సౌజన్యంతో శుక్రవారం నిర్వహించటం జరిగింది.దీనికి ఐ ఈ టి ఈ సహకారంతో ఈసిఈ,ట్రిపుల్ విభాగాల వారి సమన్వయంతో నిర్వహించిన డ్రోన్ టెక్నాలజీపై మూడు రోజుల వర్క్ షాప్ నేటితో ముగిసిందని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. యన్.కార్తీక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ డ్రోన్ టెక్నాలజీ ఇంజనీరింగ్తో సహా వివిధ రంగాలలో పరిశోధన అభివృద్ధిపై దృష్టి సారించాలని దీని నిర్దిష్ట లక్ష్యం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రాజెక్టుల ద్వారా తెలియజేయబడుతుందన చెప్పారు. డ్రోన్ టెక్నాలజీ అనేది చాలా ఆకర్షణీయమైన, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు, ఇది వ్యవసాయ రంగం, నిఘా డెలివరీ సేవలు వంటి వివిధ రంగాలలో చాలా అవకాశాలను తెస్తుంది. డ్రోన్ టెక్నాలజీ పై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై లోతైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఈసిఈ విభాగాధిపతి



డాక్టర్ పాముల.శేఖర్ బాబు, కళాశాల ట్రిపుల్ ఈ విభాగాధిపతి కోట.రామకృష్ణప్రసాద్ కళాశాల శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి , ఈ వర్క్ షాప ద్వారా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో నూతన విజ్ఞానాన్ని పొందడం, పరిశ్రమలోఆచరణాత్మకమైనఅనుభవాన్ని కలిగించడం భవిష్యత్ ప్రొఫెషనల్ మార్గంలో ముందుకు సాగడానికి ఇది కీలకంగా ఉంటుందని ఈ వర్కుషాపులో తమ టీం ల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విద్యార్థులకు మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ సమన్వయకర్తలుగా మిష్టర్ పి. నాగశేఖర్ మిష్టర్ వి.బి.గోపాల కృష్ణ , మిష్టర్ యన్ జి కృష్ణ ,మిష్టర్ జె.కాంతయ్య లు వ్యవరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వర్క్ షాప్ విజయవంతం చేశారు.




## పొంగులేటి ఆధ్వర్యంలో డీజీపీకి ఫిర్యాదు...

సత్తుపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త:



ఈనెల 18వ తారీకు బీసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బందు కార్యక్రమానికి బిజెపి సంపూర్ణ మద్దతు ప్రకటించి సత్తుపల్లి పట్టణంలో బంధు కార్యక్రమం నిర్వహిస్తుండగా చూసి తట్టుకోలేని కాంగ్రెస్ కార్యకర్త లు బిజెపిపై దాడి చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ (సంఘటనల్లో లేని పాలకొల్లు శ్రీనివాస్) ఈవి రమేష్ , రాఘవరావు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి ఏకపక్షంగా వ్యవహరించిన పోలీస్ డిపార్ట్మెంట్ పై దాడి చేసిన కాంగ్రెస్ మూకపై చర్యలు తీసుకోవాలని జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ డాక్టర్ పొంగిలేటి సుధాకర్ రెడ్డి నాయకత్వంలో డిజిపి శివధర్ రెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆయన వెంటఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు రాష్ట్ర బిజెపి కోశాధికారి దేవకి వాసుదేవరావు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈవి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు ఉన్నారు. సత్తుపల్లి లో జరిగిన సంఘటన రాష్ట్ర డీజీపీశివధర్ రెడ్డి కి పొంగులేటి సుధాకర్ రెడ్డి పూర్తి సమాచారం తెలియజేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.

## 26న జరిగే మెగా జాబ్ మేళాను జయప్రదం చేయండి...

### - ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి..

సత్తుపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోని మెట్టఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 26న జరిగే మెగా జాబ్ మేళాను పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు పిలుపునిచ్చారు. శుక్రవారం రాణి సెలబ్రేషన్స్ హాల్లో నియోజకవర్గస్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థల, నిరుద్యోగ యువతీ యువకులతోసన్నాహకసమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిదయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమారులు మాట్లాడుతూ ఎంతోమంది యువతి యువకులు చదువుకొని ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని వివిధ కంపెనీలను పిలిపించి నిరుద్యోగ యువతకుఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లువారు తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగ యువత యువకులు 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు వారికి వివిధ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే దంపతులు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులు ఈ అవకాశాన్ని గ్రామ ,పట్టణాల్లోని, నిరుద్యోగ యువత ,యువకులకు కల్పించేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి అనిసెట్



రఘు, జేవిఆర్ , కిష్టారం, ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఎంవి నరసింహారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి , గాది చెన్నారావు, కమలపాషా, పింగళి శామ్యూల్, పలు మండలాల తాసిల్దార్లు ఎండిఓ లు నిరుద్యోగ యువతీ యువకులు హాజరైన వారిలో ఉన్నారు.



## తేకులపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తేకులపల్లి మోడల్ స్కూల్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, పనితీరు, ఫలితాలపై ఆరా తీసి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించినందుకు ప్రిన్సిపల్ టీబి రూపస్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొరవడిన మౌలిక వసతులుచ ఫర్నిచర్ గూరించి ప్రిన్సిపల్ వారికి వివరించారు. తన ఎమ్మెల్యే నిధులతో వారంలో కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. డిపిఆర్ లు తయారు చేయించి సిద్ధపరచాలని ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

## సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలి..

### - ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య..

సత్తుపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త:

సత్తుపల్లి ఆర్టీసీ డిపోని ఖమ్మం డిప్యూటీఆర్ ఎం మల్లయ్య శుక్రవారం సందర్శించారు. డిపోలోని రికార్డులను పరిశీలించి ఏడీసీలు , కంట్రోలర్తో డిపో మేనేజర్ కార్యాలయంలోసమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూసంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి నిరంతరం కృషిచేయాలని కోరారు. రికార్డులను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించి రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని మల్లయ్యకోరారు. ముందుగా డిపో గ్యారేజ్ పరిశీలించి, నిర్వహణపై తగు సూచనలు చేశారు.డిపో అభివృద్ధిలో ఉద్యోగు లుకీలకపాత్ర కాబట్టి వారితో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఈ పీకే, ఓ ఆర్, పెరిగే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు. కల్లూరు బస్టాండు, బంజర బస్టాండులను



పరిశీలించారు. గతంలో మాదిరిగా డిపో అభివృద్ధికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలని ఆయన ఆకాంక్షి ంచారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై అధికారులు కుతగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఊటుకూరి.సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలివేరుసాహితి, ఏ బీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజర్ లో అయ్యప్పల మహా పడిపూజ

కల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పోలోజు కనకాచారి స్వామి 18 వ పడి పూజ అంగరం వైభవంగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప నామశరణు తో పడిపూజ ప్రాంగణమంతా మారుమ్రోగింది. రాధాకృష్ణ గురుస్వామి ఆద్వర్యం లో జరిగిన ఈ పడి పూజ కార్యక్రమంలో పోలోజు కనకాచారి, శివ లీల, కృష్ణ, విజయ్, నారాయణరావు, లక్ష్మణరావు, జక్కు క్రిష్ణయ్య, సిద్దు, సాయిని రవి, శ్రీను, రామక్రిష్ణ, జక్కు కృష్ణయ్య స్వామి,నీలం కృష్ణయ్య స్వామి, అంజి స్వామి, లక్ష్మణరావు స్వామి, రవి స్వామి, పెద్ద బోయిన విజయ స్వామి తదితర అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



## అయ్యప్పల అన్నదాన కార్యక్రమానికి వితరణ

**కల్లూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణం మదిర రోడ్డు లో గల నాగుబండి శ్రీనివాస్ రావు భవనం నందు జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి సొంగల రాంబాబు శుక్రవారం 5116 రూ.లు విరాళం అందించి అయ్యప్పలకు అన్నప్రసాదం అందజేశారు.



# సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన

## నైపుణ్యాల అభివృద్ధికి ఐదు రోజుల ఏఐపై లెర్నింగ్ వర్క్‌షాప్

### కళాశాల అధ్యక్షులు కాటేపల్లి నవీన్ బాబు

**ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :**

సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల అభివృద్ధికి విద్యార్థులకు అవగహన కార్యక్రమం ఏర్పాటు చేశామని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల అధ్యక్షులు కాటేపల్లి నవీన్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో కంప్యూటర్ సైన్స్, సిఎస్ఎంఎఐడి విభాగం ఆధ్వర్యంలో "రియల్‌టైమ్ ప్రాజెక్టులతో కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాస ఫండమెంటల్స్" పై ఐదు రోజుల ఆచరణాత్మక వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత యుగం పూర్తిగా సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత యుగమన, ప్రతి రంగంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్, మిషిన్ లెర్నింగ్ విస్తృత ప్రాధాన్యత పొందుతున్నాయని పరిశ్రమలు, విద్యా రంగం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లోని టెక్నాలజీలు విప్లవాత్మక మార్పులను తీసుకువస్తున్నాయని ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తాజా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పిస్తాయని, అలాగే ప్రయోగాత్మక జ్ఞానం పెంపొందిస్తాయని, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పొందిన అనుభవాన్ని భవిష్యత్తులో తమ ప్రాజెక్టలలో, కెరీర్‌లో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్ టెక్నాలజీలు ప్రపంచాన్ని మార్చుతున్న రెండు ప్రధాన శక్తులని, ఈ రంగాల్లో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత అవకాశాలు ఉంటాయని, ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు కేవలం సిద్ధాంత జ్ఞానం కాకుండా, ప్రాక్టికల్ అనుభవం కూడా పొందుతారని, రియల్ టైమ్ ప్రాజెక్టులపై పనిచేయడం ద్వారా డేటా అనాలిసిస్, మోడల్ బిల్డింగ్, ప్రిడిక్షన్, మరియు ఆటోమేషన్ వంటి అంశాలను లోతుగా అర్థం చేసుకోగలుగుతారని, ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకొని, తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచి, పరిశ్రమలో ముందంజలో నిలవాలని, మరియు కళాశాలకి మాతృభూమికి మంచి పేరు తేవాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ సయ్యద్ రిజ్వాన్ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషిన్ లెర్నింగ్ యొక్క ప్రాథమిక సూత్రాలను, డేటా హ్యాండ్లింగ్, మోడల్ ట్రైనింగ్, ప్రిడిక్షన్ టెక్నిక్స్, మరియు రియల్ టైమ్ ప్రాజెక్టుల రూపకల్పన గురించి సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని, ప్రతిరోజూ ప్రాక్టికల్ సెషన్లలో విద్యార్థులకు వివిధ రకాల డేటా ఆధారిత ప్రాజెక్టుల రూపొందించి తమ నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకునేలా మరియు పరిశ్రమలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, అనుభవజ్ఞానం పొందుతారని, విద్యార్థులు నేర్చుకున్న దానిపై అంచనా పరీక్షలు నిర్వహించి దానిలో ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థినులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ యొక్క ఉద్దేశ్యం విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయడమని, మరియు వారి ఆవిష్కరణాత్మక ఆలోచనలకు దారితీయడమని, ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని తన భవిష్యత్తు సాంకేతిక కెరీర్‌లో విజయవంతం అవ్వాలని తెలిపారు. ఐదు రోజుల వర్క్ షాప్ భాగంగా రిసోర్స్ పర్సన్స్ ఉమాశంకర్ పారెళ్ళ, సయ్యద్ బాజీ, సయ్యద్ రిజ్వాన్, మరియు యశ్వంత్ గొడ్డేటి విద్యార్థినులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఇంజన్ నరసింహారావు, సి ఎస్ ఎం ఏ డి విభాగాధిపతి మద్దినేని వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, అధ్యాపకులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి..

### మండల వ్యవసాయాధికారిణి వాణి

**కూసుమంచి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త) :**

వరి సాగుచేసిన రైతులు ప్రతికూల వాతావరణ ఏర్పడిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని గైగోల్లపల్లి గ్రామంలో వరి పొలాలను ఏవో వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు గింజ పాలు పోసుకునే దశ నుండి కోత దశలో ఉన్నాయని తెలిపారు. ఈ సమయంలో అక్కడక్కడా కంకి నల్లి ఆశించినట్లు గమనించడం జరిగిందని, దీని నివారణకు స్పైరోమెసిఫిన్ లీటరు నీటికీ ఒక గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత వాతావరణంలో కాటుక తెగులు ఆశించే అవకాశం ఉందని దీని నివారణకు ప్రాపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి లేదా కార్బెండజిమ్ 50శాతం డబ్ల్యూపీ మందును 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ సంవత్సరం మండలంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొదలవ్వనున్నాయని, రైతులందరూ వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, రైతులు పాల్గొన్నారు.






## ఘనంగా అయ్యప్ప భక్తుల శరణ ఘోష భజనలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

అయ్యప్ప మాలధారణ భక్తులు శుక్రవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వాములు చేసిన శరణ ఘోష మారుమోగింది.



అయ్యప్ప భజన, ఆటా. పాటలతో అందరూ సందడి చేశారు. అనంతరం, అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలని చెప్పారు. ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని అన్నారు. అయ్యప్ప దీక్ష ఆధ్యాత్మికం, ఆరోగ్యంకు దోహదపడుతాయని అన్నారు. గురుస్వామి మాదాసు శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో గురుస్వాములు కనపర్తి కోటేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మాదాసు శ్రీనివాసరావు. కొమ్మూరి నరేష్, నాగేందర్. నున్నా ఉదయ్, శంకర్, పావులూరికోటేశ్వరరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కు దెబ్బతిన్న వరి పంట

**నేలకొండపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షం కు దెబ్బతిన్నది. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన వరి పంట నేలకు వాలింది. మరో వారంలో వరి



కోతకు సిద్ధమవుతున్న తరుణంలో వర్షం రూపంలో రైతుల కష్టం నీటి పాలైంది. అనంతనగర్ గ్రామానికి చెందిన ఆనం వెంకటరెడ్డి తనకున్న రెండు ఎకరాలతో పాటు మరో రెండు ఎకరాలు కౌలు కు తీసుకుని వరి సాగు చేశాడు. పంట కోత దశలో ఎడతెరిపి లేని వానల వలన వరి కంకులు నేలకు వాలింది. అయితే ఆ పంట చేతికి రావటం కష్టమని ఆవేదన చెందుతున్నాడు. తనకు దాదాపు రూ.1.50 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయినట్లు వాపోయారు. ప్రభుత్వం నేలకు పడిపోయిన వరి పంట పోలాలను పరిశీలించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.

## వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి..

### మండల వ్యవసాయాధికారిణి వాణి

**కూసుమంచి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త) :**

వరి సాగుచేసిన రైతులు ప్రతికూల వాతావరణ ఏర్పడిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని గైగోల్లపల్లి గ్రామంలో వరి పొలాలను ఏవో వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు గింజ పాలు పోసుకునే దశ నుండి కోత దశలో ఉన్నాయని తెలిపారు. ఈ సమయంలో అక్కడక్కడా కంకి నల్లి ఆశించినట్లు గమనించడం జరిగిందని, దీని నివారణకు స్పైరోమెసిఫిన్ లీటరు నీటికీ ఒక గ్రాము చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత వాతావరణంలో కాటుక తెగులు ఆశించే అవకాశం ఉందని దీని నివారణకు ప్రాపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి లేదా కార్బెండజిమ్ 50శాతం డబ్ల్యూపీ మందును 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ సంవత్సరం మండలంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొదలవ్వనున్నాయని, రైతులందరూ వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, రైతులు పాల్గొన్నారు.



# బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

## కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల మేనేజ్‌మెంట్‌పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఆసుపత్రుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వర్గీకరించి, ప్రత్యేక కంటైనర్లలో నిల్వ చేయడం, వాటిని గుర్తించిన సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయంగా పారవేయడం అనివార్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో బయో వ్యర్థాల నిర్వహణ బాధ్యత వహించే నోడల్ అధికారులు ఉండాలని, వారు ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నమోదు చేసి, నియమిత సర్టిఫైడ్ ఏజెన్సీకి అందచేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వాహనాల శానిటేషన్ వంటి అంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని అన్నారు. పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి అధికారులు ఆసుపత్రులను తరచూ పరిశీలించి, బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం బయో వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలి. సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం, రక్షణ పరికరాలను ఉపయోగించడం, వ్యర్థాలను క్రమపద్ధతిలో నిర్వహించడం తప్పనిసరి అని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఎంపీలు లేదా ఇతర వ్యక్తులు బయో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపినట్లయితే, కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై పెనాల్టీ విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణను ప్రయోగాత్మకంగా జిల్లాలో ఒక ప్రాంతంలో అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఆసుపత్రులు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి, బయో వ్యర్థాల సురక్షిత నిర్వహణ, నియమావళి భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే, జిల్లావ్యాప్తంగా ఆసుపత్రులలో అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను రూపొందించమని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన భద్రతా అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి విజయలక్ష్మి, డిసిహెచ్ఓ రవిబాబు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డీ.ఈ. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సుజాత, మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలి

## నవంబర్ 1 నుండి 7 వరకు కేంద్ర బృందం పర్యటన..

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లను మరియు ఆరోగ్య కేంద్రాల స్థితి గతులను స్వయం గా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన మరియు ఆయు ష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్య క్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు, శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్‌పేషెంట్ విభాగం, శానిటేషన్ విభా గం, పేషెంట్ వేటింగ్ హాల్స్ సవివరంగా పరిశీలించారు. ఆరోగ్య కేం ద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి, అని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. పేద , మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో శుభ్రత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బయో వ్యర్థాల నిర్వహణలో నిరక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోగులకు అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు కొనసాగించాలన్నారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటన విజయ వంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు మరియు వైద్య సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి, వైద్యులు, పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

## అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సీటి ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. అడిషనల్ డీసీపీ లా అండ్అర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ లా అండ్అర్డర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రాణాలిచ్చి.. విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ..అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో తలసేమియా చిన్నారి బాధితులకు సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తాన్ని అందించాలని శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధనంగా సకాలంలో రక్తం



అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. భారీ ఎత్తున యువత, పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజలందరిని తరలివచ్చి150 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన యువతకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు బాలకృష్ణ, భానుప్రకాశ్, మోహన్ బాబు, సత్యనారాయణ, ఉస్మాన్ షరీఫ్, రాజిరెడ్డి, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్ ,సాంబశివరావు, డాక్టర్ వేణుమాధవ్ సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ,ఆటో యునియన్ పాల్గొన్నారు.

# చెత్తను తొలగించిన సింగరేణి అధికారులు



## వార్తకు స్పందన...

**కొత్తగూడెం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** దీపావళి సందర్భంగా కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో క్రాకర్స్ షాపులో యజమానులు టపాసుల విక్రయాల అనంతరం చెత్తాచెదారాన్ని అక్కడే వదిలి వెళ్ళిపోయారు. దీంతో ప్రకాశం స్టేడియం మొత్తం డంపింగ్ యార్డ్ ను తలపించింది. ఈ విషయాన్ని ఖివార్తా ఖిపత్రిక ఖిఖిఇది డంపింగ్ యార్డ్.. కాదుఖిఖి అనే శీర్షికను శుక్రవారం ప్రచురించింది. ఈ కథనానికి సింగరేణి అధికారులు స్పందించారు.. హుటాహుటిన సింగరేణి పారిశుధ్య కార్మికులను పంపించి ప్రకాశం స్టేడియంలో ఉన్న చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ల సాయంతో తరలించారు. అదేవిధంగా ఖాళీ మద్యం సీసాలను కూడా తొలగించారు. వార్తాపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి సింగరేణి అధికారులు శుభ్రం చేయించడం పట్ల వాకర్లు, క్రీడాకారులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను


వార్త
ఇది డంపింగ్ యార్డ్... కాదు!!



యాజమాన్యానికి తెలియజేసిన ఖివార్తా.ఖి దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

ఏన్కూరు,అక్టోబర్ 24, ప్రభాత వార్త :



మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది తీరును..పనితీరును..ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను క్షుణంగా పరిశీలించారు.ప్రతిరోజు వైద్యశాలకు వచ్చు ఓపీలను ఆ మె అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ లో టెస్టులు ఏవిధంగా నిర్వహిస్తున్నారు..డెలివ రీస్ కీ సంబంధించిన అన్ని రికార్డులు..హాస్పిటల్ సిబ్బంది హాజరు రికార్డులను ఆమె పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యశాల అందించేందుకు రికార్డుల నిర్వహణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బందికి ఆమె సూచించారు.ఈ సందర్భంగా కళావతి బాయి పలు అంశాలను సమిక్షి స్తూ సిబ్బం దికి స్పష్టమైన సూచనలు అందించారు.ప్రధానంగా..సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు నిర్వహించేందుకు అవసరమైన స దుపాయాలు సిద్ధం చేసుకోవాలని..రాత్రి వేళలో కూడా సేవలు అందే విధంగా సి బ్బంది విధి నిర్వహణ చేయాలని ఆమె సూచించారు.ఫార్మసీ పరిశీలన: ఔషధ ని ల్వలు సక్రంగా ఉన్నాయా..గడువు ముగిసిన మందులు తొలగించబడ్డాయా..అనే అంశాలను తనిఖీలు చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.ల్యాబ్ పరిశీ లన :అవసరమైన పరీక్ష పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా..పరీక్ష రికార్డులు సమ యానికి నమోదు చేపడుతున్నాయా అనే విషయాలను ఆ పరిశీలించారు.ఓపి..మ రియు మరియు ఐపి రిజిష్టర్లలో రోగులు వివరాలు..అందించిన చికిత్స ఫాలో అప్ చర్యలు సక్రమముగా నమోదు చేయాలని ఆమె వారికి సూచించారు.అదే విధంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల..బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉం చాలని..చెత్తను సకాలంలో తొలగించాలని..రోగులకు పరిశుభ్రమైన వాతావరణ క ల్పించాలని సిబ్బందికి ఆదేశించారు.సిబ్బంది హాజరు..విధి నిర్వహణ సిబ్బంది స మయానికి విధులకు హాజరై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆమె ఆదే శించారు.ఈ సందర్భంగా కళావతి భాయి మాట్లాడుతూ..ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వారికి అందిస్తున్న ఆరోగ్య సేవలు నాణ్యత మెరుగుపరచడమే లక్ష్యంగా పలు సూ చనలు చేయడం జరిగిందని అన్నారు.ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు ప్రజలకు అం దుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.చేతిలో చిల్లి గవ్వ లేని పేదలు మాత్రమే ప్రభుత్వాసుపత్రులకు..వస్తుంటారని..వైద్యులు పేదల సమ స్యలను దృష్టిలో ఉంచుకొని మానవత్వంతో వారికి వైద్యం అందించాలన్నారు.ఆరో గ్య కేంద్రంలో గర్భిణీ మహిళలకు వైద్య సేవలు అందిస్తూ..డెలివరీల సంఖ్య పెంచా లని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖప్రసవం అయ్యేలా చూ డాలని ఆమె అన్నారు.రోగులకు అవసరమైన మందులను అందు బాటులో ఉంచు కొని..ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు,పుణ్యవతి, పుష్పరాణి,నీరజా, సౌజన్య,ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల వెంకటరమణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

లక్షీ మ్రపూర్ గ్రామంలో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి మార్క్ ఫెడ్ డిఎం హబీబ్ కు శుక్రవారం లేక రాశారుఆ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామ రైతు పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలను కనీస మద్దతు ధరకు విక్రయించుకునేలా తోటి రైతులను ప్రోత్స హించ టంతోపాటు రైతులు సంఘటితంగా ఏర్పడి పంటల సాగు చేపడుతూ, దళారులను నిర్మూలించేలా రైతులు పండించిన పంటలను నేరుగా వినియోగదారుల వద్దకు తీసుకెళ్లి విక్రయిస్తూ,ఇటు రైతులు, అటు వినియోగదారులకు మేలు జరిగేలా కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తోందని వరికి ప్రత్యామ్నయంగా మొక్కజొన్న సాగు చేస్తూ, కోతులు, పక్షుల నుండి పంటను రక్షి ంచుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## నేడే నాగుల చవితి విశిష్టత

అక్టోబర్ 24 వైరా (ప్రభాతవార్త)





కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక చతుర్ధిని నాగుల చవితి పండుగ అంటారు కొందరు శ్రావణ శుద్ధ చతుర్థి నాడు కూడా ఈ పండుగ జరుపుకుంటారు నాగుల చవితి సందర్భంగా పుట్టకు పూజలు చేస్తారు ప్రకృతి మానవ మనుగడకు జీవనధారమైనది కనుక దానిని దైవ స్వరూపంగా భావించి పూర్వీకులు చెట్టును పుట్టను రాయిని రప్పను కొండను కోనను నదిని పర్వతాన్ని ఇలా సమస్త ప్రాణకోటిని దైవ స్వరూపంగా చూసుకుంటూ పూజిస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే నాగుపామును కూడా నాగరాజుగా నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు కార్తీక మాసంలో నాగులచవితి జరుపుకోవడం వెనక ఒక ప్రత్యేకత ఉంది. శనివారం కార్తీక శుద్ధ చవితి సందర్భంగా ఈరోజు నాగుల చవితి పండుగగా పంచాంగ కర్తలు నిర్ణయించారు ఈరోజు తెల్లవారుజామున 5 గంటల నుంచి 10 గంటల వరకు పూజకు సుముహూర్తంగానిర్ధారించారునాగుల చవితి నాడు భక్తిశ్రద్ధలతో నాగుపామును నాగరాజుగా పూజిస్తూ చవితి రోజు నాగులను పూజించడం వలన కుజదోషం కాల సర్పదోషం కళత్ర దోషం వంటి దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి ఇంట్లో సుబ్రహ్మణ్య స్వామికి పిండి దీపం పెట్టుకోవడం ఆనవాయితీ ఉన్నవారు ఆచరించడం మంచిదని సూచిస్తున్నారు నాగుల చవితి విశిష్టత అంతా పుట్టలో పాలు పోయడం లోనే ఉంది ఈ పండుగ రోజున ఊరిలో ఉన్న దేవాలయాల్లో ఉన్న పాము పుట్టలో లేదా ఊరి బయట ఉన్న పొట్టలో పాలు పోస్తారు పుట్టలో పాలు పోయడం అనేది అనాధగా వస్తున్న ఆచారం అనంతరం ఆ తరువాత పుట్టకు ఐదు ప్రదక్షిణాలు చేసి నమస్కారం చేస్తారు ఇక నాగుల చవితి వ్రతం చేసేవారు ఈ రోజంతా పూర్తి ఉపవాసం ఉండాలి ముఖ్యంగా ఈ రోజు ఉడికించినవి వండినవి వేడి చేసిన పదార్ధాలు తీసుకోకూడదు కేవలం పండ్లు చలిమిడి కొబ్బరి నీళ్ల మాత్రమే తీసుకోవాలి మరొక ముఖ్య విషయం ఉపవాస చేసేవారు పగలు నిద్రపోకూడదు మరుసటి రోజు అంటే అక్టోబర్ 26 ఆదివారం రోజు ఉదయాన్నే తలారా స్థానం చేసి తిరిగి పుట్ట వద్దకు పాలు పోసి నమస్కరించుకొని ఇంటికి వచ్చి ఉపవాసాన్ని విరమణ చేయాలి సూచిస్తున్నారు సాంప్రదాయాలు పాటించేవారు నాగుల చవితి రోజున కూరగాయలు పండ్లు కోయకూడదని చెబుతున్నారు ఈ రోజున సంతానం లేని దంపతులు నాగదేవతను పూజిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్మకం విధంగా నాగదోషం రాహుతూ దోషాన్ని తొలగిపోతాయని విశ్వాసం.

## వేధింపులకు గురి చేసే ఆకతాయిల భరతం పడతాం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహిళలను, విద్యార్థినీలను వేధింపులకు గురి చేసే ఆకతాయిల భరతం పడతామని షీ టీం ఇన్‌ఛార్జి ఎస్ఐ లావణ్య అన్నారు. పెద్దపల్లి శాంతి నగర్‌లోని ట్రినిటీ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ అవగాహన కల్పించారు. జన సమీకరణ ప్రాంతాల్లో షీ టీం నిరంతరంగా గస్తీ కాస్తుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపడకుండా 6303923700 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్, స్నేహలత, ప్రిన్సిపాల్ నీతరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## స్థానికత ఆధారంగా అందరికీ సర్దుబాటు చేయాలి

హరిసింగ్ రాథోడ్

కామేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



స్థానికత ఆధారంగా అందరికీ సర్దుబాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సం క్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వ్యవ స్థాపక అధ్యక్షులు హరిసింగ్ రాథోడ్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 317 ప్రభావముతో స్థానికత ను కోల్పోయిన ఉద్యోగులకు సాధ్యమైనంత వరకు స్థానిక జిల్లాకు కేటాయించడం కొరకు జీవో.నెంబర్ 90.ప్రకారం షరతుల తో కూడిన బదిలీలు,డిప్యూటేషన్లుచే యుటకు ప్రభుత్వం నిర్ణయించిందనిఅన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం రెగ్యు లర్ ఉపాధ్యాయుల ఖాళీలతో పాటు ఖమ్మం జిల్లాలోని ప్రతి కన్వర్టెడ్ ఆశ్రమపాఠ శాలకు జీవో.నెంబర్ 56 ప్రకారం 4గురు రెగ్యులర్ యస్జిటిలను కేటాయించారని వాటిని ఇప్పటివరకు అమలుపరచలే దని అన్నారు.ఇప్పటికైనా తక్షణమే కేటా యించాలని డిమాండ్ చేశారు.ఆ పోస్టు లను ఖాళీలుగా చూపించాలని.అలాగే సిఆర్పిల స్థానాలను కూడా ఖాళీలుగా పరిగణించాలని,మెడికల్ గ్రౌండ్,స్పౌస్ స్థానికత ఆప్షన్ల ప్రకారం ఇతర జిల్లాల వారిని వారివారి జిల్లాకు బదిలీ,డిప్యూ టేషన్ అవకాశం కల్పించి వారి పోస్టుల ను ఖాళీ చూపించాలని అన్నారు.అదే విధంగా ప్రతి తరగతిలో సెక్షన్ల ప్రకారం ఖాళీలను ప్రకటించాలని,ఖమ్మం జిల్లా లోకల్ క్యాడర్ అందరికి జిపియస్ పాఠశాల,ఆశ్రమపాఠశాల, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో సర్దుబాటు చేయాల ని అన్నారు.ప్రతి ఆశ్రమ కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో యల్ ఎఫ్ యల్ హెచ్ యమ్ పోస్టులను చూపించి బదిలీలు, డెప్యూటేషన్లు సివియారిటీ ప్రకారం ఆర్డర్ ఆఫ్ మెరిట్ ననుసరించి కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్స్ వైపు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## కులాంతర వివాహం కక్ష...

వీణవంక, ప్రభాత వార్త:

కక్షతో ఒక వ్యక్తిపై దాడి చేసి హత్య చేసిన కేసులో నలుగురు నిందితులకు కరీంనగర్ నాలుగవ అదనపు సెషన్స్ జడ్జి జే. కవిత శుక్రవారం జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రధాన నిందితుడితో పాటు మరో ముగ్గురికి జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున జరిమానా కూడా విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూలూరి శ్రీరాములు కథనం ప్రకారం.... వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆవునూరి శ్రీనివాస్, అదే గ్రామానికి చెందిన గౌతమి ఇరు వురు ప్రేమించుకుని 2016లో కులాంతర వివాహం చేసుకున్నారు. ఈ వివాహం కారణంగా గౌతమి తల్లిదండ్రులు, సోదరులు శ్రీనివాస్ పై కక్ష పెంచుకున్నారు. 2017లోనే శ్రీనివాస్ పై దాడి చేయగా అప్పుడు ఒక కేసు నమోదైంది. శ్రీనివాస్, గౌతమి దంపతులకు ఇద్దరు సంతానం. అయితే కొంత కాలంగా శ్రీనివాస్ మద్యం అలవాటుకు బానిసై భార్యను వేధించేవాడు. 2019 జూన్ 23వ తేది రాత్రి 9 గంటల సమయంలో శ్రీనివాస్ మద్యం సేవించి తన మోటార్ వాహనం పై ఇంటికి వస్తుండగా, గౌతమి తల్లిదండ్రుల ఇంటి వద్ద ఆగి, ఫోన్‌లో భార్యతో మాట్లాడుతూ వారి తల్లిదండ్రులను దూషించాడు. ఇది గమనించిన గౌతమి సోదరులు మండల సంపత్, దేవేందర్, తల్లి మండల లక్ష్మి అక్కడకు వచ్చి శ్రీనివాస్‌పై దాడి చేసి కొట్టారు. ఆ తరువాత గౌతమి తండ్రి మండల ఓదెలు బండ రాయితో శ్రీనివాస్ పై బలంగా కొట్టగా అతడికి తీవ్ర గాయాలయ్యాయి. దాడి జరుగుతున్న విషయం ఫోన్ సంభాషణ ద్వారా తెలుసుకున్న గౌతమి వెంటనే ఘటనా స్థలానికి చేరుకోగా, శ్రీనివాస్ రక్తపు మడుగులో స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు. వెంటనే అతడిని జమ్మికుంట ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ 2019 జూన్ 25న శ్రీనివాస్ (31) మరణించాడు. సంఘటన పై వీణవంక ఎస్ఐ కృష్ణారెడ్డి కేసు నమోదు చేయగా, దర్యాప్తు తదుపరి జమ్మికుంట సిఐ లు ముత్తి లింగయ్య, ఆ తర్వాత రాములు కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జూలూరి శ్రీరాములు వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి జే. కవిత, నిందితులైన మండల ఓదెలు (48), మండల సంపత్ (28), మండల దేవేందర్ (25), మండల లక్ష్మి (45) లకు జీవిత ఖైదు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## శ్రీ వర్షిత మృతి పై న్యాయ విచారణ జరిపించాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శ్రీ వర్షిత ఆకస్మిక మృతి పట్ల న్యాయ విచారణ జరిపించాలని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాల్లో చదువుకునే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి పట్ల గురుకులాల కార్యదర్శులు ఆయా జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కలిగి ఉండాలని చనిపోయిన విద్యార్థిని శ్రీ వర్షిత మృతికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలని వాసు వడ్లూరి విద్యార్థిని కుటుంబం పక్షాన డిమాండ్ చేశారు.